
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

మాస్టర్ కీ TV (అంబేడ్కర్ TV) ఛానల్
కావలెను
Senior Anchor
Graphic Designer
Sub-Editor
Marketing Manager
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు
8886656884, 9948725373

సంపుటి 12 సంచిక 214 విశాఖపట్నం | బుధవారం 21 ఏప్రిల్ 2021 | 8 పేజీలు | వెల : 5.00

# రైతుల ఖాతాల్లోకి వడ్డీ రాయితీ జమ

### అన్నదాతలకు ఇచ్చిన వాగ్దానాల అమలులో భాగంగా.. ఆరు లక్షల మందికి పైగా రైతులకు వడ్డీ రాయితీ:జగన్




అమరావతి,ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి: అన్నదాతలకు ఇచ్చిన వాగ్దానాల అమలులో భాగంగా.. ఆరు లక్షల మందికి పైగా రైతులకు వడ్డీ రాయితీ అందించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. 2019-20 రబీ సీజన్‌లో లక్ష రూపాయల వరకు పంట రుణాలు తీసుకుని ఏడాదిలోపు తిరిగి చెల్లించిన 6,27,906 మంది రైతులకు ఏపీ ప్రభుత్వం వడ్డీ రాయితీ అందించింది. ఈ మేరకు సీఎం జగన్ మంగళవారం తన క్యాంపు కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి రూ. 128.47 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ప్రపంచంలో 60శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారని అన్నారు. రైతులు, రైతు కూలీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం బకాయిలను కూడా చెల్లించామని చెప్పారు. రైతులకు ఉచితంగా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలతో ఎంతో మేలు జరుగుతోందని చెప్పారు. వచ్చే నెలలో మరో విడత రైతు భరోసా సాయం అందిస్తామని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. ఇక లక్ష రూపాయల వరకు పంట రుణాలు తీసుకుని, ఏడాది లోపు ఆ రుణం తిరిగి చెల్లించిన రైతులందరికీ సున్నా వడ్డీ పంట రుణాల పథకం వర్తింపజేస్తున్న విషయం తెలిసిందే. అయితే రైతులకు ఇప్పటివరకు రూ. 1,132.54 కోట్ల వడ్డీ రాయితీని ప్రభుత్వం అందజేసింది. రైతులు అప్పుల ఊబిలో చిక్కుకోకుండా వడ్డీలేని రుణాలు ఇస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన మాట మేరకు.. అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం వైఎస్ జగన్ వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల పథకం అమలు చేస్తున్నారు. తొలుత ఈ-క్రాప్‌లో నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే సున్నా వడ్డీ పంట రుణాల పథకం వర్తింపజేయాలని నిర్ణయించారు. అయితే ఈ-క్రాప్‌లో 2,50,550 మంది రైతులు మాత్రమే నమోదు చేసుకున్నారు. మిగిలిన రైతులలో బ్యాంకర్లు అర్హులుగా గుర్తించిన వారందరికీ ఇప్పుడు సీఎం జగన్ ఉదారంగా ఈ పథకాన్ని వర్తింజేసి వడ్డీ రాయితీ చెల్లిస్తున్నారు.

## రాహుల్ గాంధీకి కరోనా పాజిటివ్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి:కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కరోనా బారిన పడ్డారు. వైద్య పరీక్షల్లో ఆయనకు కోవిడ్ పాజిటివ్ వచ్చింది. కోవిడ్ లక్షణాలు స్వల్పంగా కనిపించినట్టు రాహుల్ మంగళవారం ఓ ట్వీట్‌లో తెలిపారు. ఇటీవల కాలంలో తనను కలిసిన వారు సేఫ్టీ ప్రోటోకాల్‌ను పాటించాలని, సురక్షితంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ప్రచారాన్ని రాహుల్ ఇటీవల రద్దు చేసుకుంటున్నట్టు ప్రకటించారు. కాగా, కాంగ్రెస్ సీనియర్ నేత ఆనంద్ శర్మ, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సైతం మంగళవారం కరోనా బారిన పడ్డారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సోమవారంనాడు కరోనాతో ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరారు. రెండ్రోజుల క్రితం కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సైతం కరోనా పాజిటివ్ బారిన పడ్డారు.

## కరోనా నియంత్రణకు సైన్యం సహకరించాలి : రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ,ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో కరోనా వైరస్ కేసులు భారీగా పెరుగుతున్న వేళ మహమ్మారిని ఎదుర్కొనేందుకు రాష్ట్ర పరిపాలనకు సహాయం అందించాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైన్యానికి సూచించారు. సైనిక ఆసుపత్రులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో కొవిడ్? రోగులకు చికిత్స అందించాలన్నారు. ఈ మేరకు ఆర్మీ చీఫ్ ఎంఎం నరవనేతో రక్షణ మంత్రి చర్చించారు. కరోనా బాధితులు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో పరిస్థితుల ఆధారంగా ఆర్మీకి చెందిన సీనియర్ అధికారి ముఖ్యమంత్రిని సంప్రదించి అవసరమైన సహకారం అందించాలని చెప్పినట్లు రక్షణ వర్గాలు తెలిపాయి. కరోనా నియంత్రణకు తమ వంతు సాయం సహాయం అందించేందుకు ఎలా సహాయపడుతుందనే విషయంపై రక్షణ మంత్రిత్వశాఖ శాఖ త్రివిధ దళాలతో సంప్రదింపులు జరిపినట్లు పేర్కొన్నాయి. పరిస్థితిని ఎదుర్కోవడంలో తమ సంసిద్ధతను తెలుసుకోవడానికి భారత వైమానిక దళం, నేవీ నాయకత్వానికి సైతం తెలియజేసినట్లు ఆ వర్గాలు చెప్పాయి. విదేశాంగ, రక్షణ కార్యదర్శి అజయ్ కుమార్ పౌర అధికారులకు సాయుధ దళాలు సహాయం అందించే ప్రాంతాలపై సమీక్షించారు. ఇప్పటికే డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) దేశవ్యాప్తంగా పౌర పరిపాలనకు సహకరించాలని ఆదేశాలు ఇవ్వగా.. ఢిల్లీలోని విమానాశ్రయం సమీపంలో వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసింది. 250 పడకలతో పని చేయగా.. వాటి సంఖ్యను వెయ్యికి పెంచనున్నారు. లక్నోలో సైతం ఇదే తరహా సదుపాయాలు డీఆర్‌డీఓ కల్పించింది.

## తెలంగాణలో నైట్ కర్ఫ్యూ

హైదరాబాద్,ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో కరోనా మహమ్మారి రోజురోజుకూ విజృంభిస్తుండటంతో కేసీఆర్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. కరోనాను నియంత్రించేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా నైట్ కర్ఫ్యూ విధిస్తున్నట్లు ప్రభుత్వం ఓ జీవోను జారీ చేసింది. రాత్రి 9 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు కర్ఫ్యూ విధిస్తున్నట్లు సర్కార్ స్పష్టం చేసింది. ఇవాళ్టి నుంచి ఏప్రిల్ 30 వరకు రాత్రి కర్ఫ్యూ కొనసాగనుంది. కాగా.. రాత్రి 8 గంటల వరకే రెస్టారెంట్లు, బార్లు, పబ్‌లు, క్లబ్‌లు, షాపులకు అనుమతి ఉంటుందని.. ఆ తర్వాత ఎక్కడైనా షాపు ఓపెన్ చేసినట్లు కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. అయితే.. కర్ఫ్యూ నుంచి ఆస్పత్రులు, డయాగ్నస్టిక్, మెడికల్ షాపులతో పాటు అత్యవసర సేవలకు మాత్రం కర్ఫ్యూ నుంచి మినహాయింపు ఉంటుంది.



## న్యాయం నావైపే ఉంటుంది: పుష్ప శ్రీ వాణి



విజయనగరం,ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి : తన కులంపై కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఏపీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి ఆవేదన వ్యక్తం చేశారు. నూటికి నూరు శాతం తాను ఎస్టీ కొండ దొర కులానికి చెందిన వ్యక్తిని అన్నారు. తన సోదరి స్పెషల్ డీఎస్సీ పోస్టును వెనక్కి తీసుకోవడంపై ఆమె స్పందించారు. "నాన్ లోకల్ కారణంగానే మా సోదరికి స్పెషల్ డీఎస్సీలో పోస్టు వెనుకకి తీసుకున్నారు. కులం కారణం కాదు. ఏ విషయం మీద తొలగించారన్నది ఎందుకు మీరు చెప్పడం లేదు. 2014 ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసినప్పుడు ఎమ్మార్వో ఇచ్చిన కుల ధృవీకరణ పత్రాన్ని సమర్పించినందుకు రిటర్నింగ్ అధికారికి అనర్హత వేటు వేయాలని కొందరు ఫిర్యాదు చేశారు" అని పుష్ప శ్రీ వాణి తెలిపారు. "అయితే, ఎస్టీ కుల ధృవీకరణ పత్రం ఆర్డీవో కాకుండా ఎమ్మార్వో ఇవ్వచ్చొన్న నిబంధన ఉందని%ా% ఇదే విషయం సంబంధిత రిటర్నింగ్ అధికారి వద్ద నుంచి లిఖిత పూర్వకంగా తీసుకున్నాం. దీనిపై విచారణ జరుగుతుంది. నిజాలు త్వరలోనే తేలుతాయి. రాజకీయంగా కొందరు నాపై ఆరోపణలు చేస్తున్నారే తప్ప.. వాళ్లకీ తెలుసు నేను ఏ తప్పు చేయలేదని. కానీ అబద్ధాన్ని పది సార్లు చెప్పి నిజం అనిపించాలని ప్రయత్నం చేస్తున్నారు. న్యాయం నావైపే ఉంటుందని ఆశిస్తున్నాను" అన్నారు పుష్ప శ్రీ వాణి.

## కరోనాతో చెస్ ఆడుతున్నాం.. ఎవరు గెలుస్తారో చూద్దాం: ఎయిమ్స్ చీఫ్



న్యూఢిల్లీ,ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో ప్రస్తుతం కరోనాతో చెస్ ఆడుతున్నాం. మనం ఒక ఎత్తు వేస్తే.. వైరస్ మరో ఎత్తు వేస్తోంది. ఈ ఏడాది చివరిలోపు ఎవరు గెలుస్తారో చూద్దాం అని అన్నారు ఎయిమ్స్ చీఫ్ రణ్‌దీప్ గులేరియా. న్యూస్18 చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివరిలోపు వైరస్ కాస్త తగ్గుముఖం పడుతుందని, వచ్చే ఏడాది తొలి అర్ధభాగం ముగిసే వరకు మనం కాస్త ఊపిరి పీల్చుకోవచ్చని ఆయన అన్నారు. అయితే ఇది జరగాలంటే వ్యాక్సిన్లు అందుబాటులో ఉండాలి. కరోనా కొత్త వేరియంట్లను ఎప్పటికప్పుడు అర్థం చేసుకోవాలి అని రణ్‌దీప్ స్పష్టం చేశారు.కొత్త వేరియంట్లపై చాలా వేగంగా పరిశోధనలు జరగాలని ఆయన నొక్కి చెప్పారు. భవిష్యత్తులో ఈ మహమ్మారి ఎలా ప్రవర్తిస్తుందో, మనం దానిని ఎలా ఎదుర్కొంటామో చూడాలి. వ్యాక్సినేషన్ అయినా, కొవిడ్‌ను ఎదుర్కొనేందుకు మనం వ్యవహరించే తీరు అయినా, కొత్త యాంటీ వైరల్ డ్రగ్స్ అభివృద్ధి చేయడం అయినా ప్రస్తుతం మనం వైరస్‌తో చెస్ ఆడుతున్నాం. మనం ఒక ఎత్తు వేస్తే అది మరొక ఎత్తు వేస్తోంది అని రణ్‌దీప్ గులేరియా అన్నారు.

### నిర్లక్ష్యం, మ్యుటేషన్ల వల్లే..

ప్రజల్లో నిర్లక్ష్యం, వైరస్ కొత్త మ్యుటేషన్లు సెకండ్ వేవ్‌కు కారణమయ్యాయని ఆయన చెప్పారు. జనవరి, ఫిబ్రవరిల్లో కేసులు తగ్గాయి. వ్యాక్సినేషన్ ప్రారంభమైంది. ఈ సమయంలో ఇక వైరస్ లేదని అంతా భావించారు. కానీ వైరస్ ఎక్కడికీ వెళ్లలేదు. (మిగతా 2లో..)

## మార్స్‌పై నాసా హెలికాప్టర్ వెనుక మనోడు



హూస్టన్,ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి: మనిషి తయారు చేసిన హెలికాప్టర్ మార్స్‌పై ఎగిరింది. ఈ అనంత విశ్వంలో భూమిపై కాకుండా మరో గ్రహంపై ఇలాంటి అద్భుతం జరగడం ఇదే తొలిసారి. దీనిని 21వ శతాబ్దపు రైట్ బ్రదర్స్ మూమెంట్‌గా నాసా అభివర్ణించింది. అయితే ఈ అద్భుతం వెనుక ఉన్నది ఓ భారత సంతతి వ్యక్తి కావడం విశేషం. ఆ వ్యక్తి పేరు బాబ్ బలరామ్. ఈ ఇన్‌జెన్యూయిటీ హెలికాప్టర్ చీఫ్ ఇంజినీర్ మన బలరామే. ఈయన 20 ఏళ్లుగా నాసాలో పని చేస్తున్నారు.

### ఐఐటీ మద్రాస్ విద్యార్థి

బాబ్ బలరామ్ ఐఐటీ-మద్రాస్‌లో చదివారు. ఆయనది 1975-80 బ్యాచ్. ఈ ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూట్‌లో బాబ్ బలరామ్ బీటెక్, మెకానికల్ ఇంజినీరింగ్ చదివారు. ఆ తర్వాత అమెరికాలోని రెన్సెలేయెర్ పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్‌లో ఎంఎస్, పీహెచ్‌డీ పూర్తి చేశారు.

### ఆసక్తి పెంచిన అపోలో మిషన్

అమెరికా చంద్రుడిపైకి లాంచ్ చేసిన అపోలో మిషన్ బాబ్ బలరామ్‌కు స్పేస్, సైన్స్‌పై ఆసక్తి రేకెత్తించింది. అదే ఆయనను నాసావైపు అడుగులు వేయించింది. 20 ఏళ్లుగా ఆయన ఈ అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థతోనే పని చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన నాసాకు చెందిన జెట్ ప్రపల్షన్ లేబొరేటరీలో మార్స్ హెలికాప్టర్ స్కౌట్ ప్రాజెక్ట్‌కు చీఫ్ ఇంజినీర్‌గా ఉన్నారు.గతంలో ఆయన మార్స్‌పై కచ్చితమైన (మిగతా 2లో..)

Jaibheem
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
www.ambedkarrajaneethi.com
ఆధ్వర్యంలో ,
బుద్ధ జయంతి రోజున
"జీవిత సాఫల్య పురస్కారాలు "
ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.
ఈ అవార్డును 65 సంవత్సరాల పైబడి, ప్రజలతో మమేకమై
బహుజన సమస్యల మీద పోరాడిన అభ్యుదయవాదులు,
కాపు, బలిజ ,బీసీలు, ఎస్సీలు ఎస్టీలు ,ముస్లిమ్స్,క్రిస్టియన్స్
Bhuddhists వర్గాలకు సంబంధించిన వ్యక్తులకు ఇవ్వటానికి
నిర్ణయించి,ఈ దిగువ తెలిపిన వారిని కమిటీగా
నియమించడం జరిగింది.
నిశాంత్ బహుజన
CWC,& Cine Director
73963229862
నేరెళ్ల కోటేశ్వరరావు బహుజన
CWC & Director
SnehaTV and AmbedkarTV
94400538583
ఆరేపల్లి రాజేంద్ర బహుజన
CWC, and Director Co-ordination
AmbedkarTV
9440918371
మీకు తెలిసిన ఆయా వర్గాల్లోని అర్హులైన వారి వివరాలు
కమిటీకి 7-5-21 తారీకు లోపు పంపించవలసినదిగా కోరుచున్నాను
కటికల శివ భాగ్య రావు బహుజన
నేషనల్ కన్వీనర్
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
జై పూలే
జై భీమ్
జై భారత్

# పదవ తరగతి తర్వాత విద్యా ఉద్యోగ అవకాశాలపై అవగాహనా సదస్సు

**– రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన పవని భానుచంద్రమూర్తి**




చీరాల (ఒంగోలు),ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి: పదవ తరగతి తర్వాత విద్యా ఉద్యోగ అవకాశాల పై, డిజిటల్ ఎంపవర్ మెంట్ మరియు నోకియా సంస్థల సహకారం తో స్మార్ట్ పుర్ ,డిజిటల్ ఎకో విలేజ్ సిస్టం ద్వారా పేరాల మున్సిపల్ హైస్కూల్ లో అవగాహనా సదస్సులో జరిగింది. రిసోర్స్ పర్సన్ గా పవని భాను చంద్ర మూర్తి వ్యవహరించారు. పదోతరగతి అనంతరం వేయబోయే ప్రతీ అడుగు విద్యార్థుల జీవితంలో కీలక మెట్టన్నారు. పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయికి వెళుతున్న ప్రతి విద్యార్థీ సెలవుదినాలను వృథా చేయకుండా పదవ తరగతి తర్వాత చేయదగిన కోర్సుల గురించి తెలుసుకోవాలన్నారు. కరోనా నేపథ్యంలో భవిష్యత్తు అయోమయం లో పడకుండా సరిగా నిర్థేశించుకొని జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలన్నారు దీనికోసం విద్యార్థి ఈ స్థాయి నుండే పక్కా ప్రణాళికతో ముందుకు పోవలసిన అవసరం ఉంటుందన్నారు. ఇందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం, సహకారం ప్రధానమైందన్నారు. పిల్లల అనుభవాలు లక్ష్యాలకనుగుణంగా వారిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులకు ఉందన్నారు. పది తర్వాత కొందరు తమ పిల్లలకు ఇష్టం లేకపోయినా మూస పద్ధతిలోనే వెళ్ళడానికి ప్రయత్నిస్తే మరికొందరు మాత్రం తమ పిల్లల అభిరుచికి అనుగుణంగా అడుగులు వేయిస్తారని. ఇక్కడ నుంచి జరిగే విద్యాప్రయాణంలో ఏమాత్రం తడబడినా అది కెరీర్‌కు భంగం కలిగిస్తుందన్నారు. అసలు పదో తరగతి పూర్తి అయిన తర్వాత విద్యార్థులు ఎలాంటి కోర్సుల్లో చేరాలి అని కూడా చాలామంది డోలాయమానంలో పడుతుంటారని. ఈ నేపథ్యంలో విద్యార్థులు తమ ఆసక్తితో పాటు సామర్థ్యాన్ని గుర్తెరిగి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గనిర్దేశనంలో కోర్సులు ఎంచుకుంటే అది వారికి ముళ్ళబాట కాకుండా ఉంటుందన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యావ్యవస్థలో కూడా నూతన కోర్సులు ఆవిష్కృతమవుతున్నాయన్నారు. అయితే, జాబ్ ఓరియెంటెడ్ కోర్సులపై ఇటీవలి కాలంలో విద్యార్థులు అధిక ఆసక్తి చూపుతున్నారన్నారు. సాధారణంగా పదో తరగతి తర్వాత ఇంటర్మీడియెట్, పాలిటెక్నిక్, ఐటిఐ, ఒకేషనల్ కోర్సులు, ఐఐఐటీలు, పారామెడికల్ కోర్సుల్లో విద్యను అభ్యసించడానికి విద్యార్థులకు అవకాశం ఉందన్నారు. పదో తరగతి తరువాత పయనం ఎటు నిర్ణయం తీసుకొన్నట్లయితే మేలన్నారు. విద్యాలయాలు ప్రచార మోత మోగిస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఒక విధమైన మానసిక సంఘర్షణకు గురిచేస్తున్నాయన్నారు. చాలా మంది విద్యార్థులను ఇష్టం లేకున్నా సైన్స్ కోర్సుల్లో చేర్పిస్తున్నారనే వాదన ఉందని, ఒకరిని చూసి మరొకరు తమ పిల్లలపై బలవంతంగా విద్యను రుద్దడానికి ప్రయత్నిస్తే అదే వారి కెరీర్ పాలిట శాపంగా మారే ప్రమాదముందని గుర్తుంచుకోవాలన్నారు. పదో తరగతి తర్వాత చేరే కోర్సుల్లో విద్యార్థులు ఇష్టపూర్తిగా చేరితే వారి కెరీర్‌ను చక్కగా మలచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంలో వారికి స్వేచ్ఛనివ్వడం ఎంతైనా అవసరమంటున్నారు. ఒకవేళ విద్యార్థికి సామర్థ్యముండి, అతడు సాధారణ కోర్సులో చేరాలని సంకల్పిస్తే అతడికి కౌన్సెలింగ్ చేసి మనసు మార్చాలని వారు సూచిస్తున్నారన్నారు. పది తర్వాత కెరీర్‌కు మార్గదర్శిగా ఉండే రెండు/మూడేళ్ళ కాలం మాత్రం అతి విలువైనది, కీలకమైనదిగా అటు తల్లిదండ్రులు, ఇటు విద్యార్థులు భావించి తాము చేరే కోర్సులపై స్పష్టమైన అవగాహనతో నిర్ణయం తీసుకుంటే భవిష్యత్తులో చిక్కులు ఉండవని అన్నారు. సాధారణంగా విద్యార్థులు పదో తరగతి తర్వాత ఇంటర్మీడియెట్‌లో చేరడానికి ఉత్సాహం చూపుతారని, ఇప్పటి వరకు ప్రతి విద్యాసంవత్సరం, ఎంపిసి కోర్సులో చేరే విద్యార్థులే అధికంగా ఉంటున్నారని అన్నారు. ఇంజనీరింగ్ విద్యలో సులభంగా ప్రవేశాలు లభిస్తుండడంతో ఎంపిసికి అధికంగా డిమాండ్ ఉందనీ. తర్వాతి స్థానాలను బైపిసి, సిఈసి ఆక్రమిస్తున్నాయని అన్నారు. వీటితో పాటు ఎంఈసీ, హెచ్ఈసీ వంటి సంప్రదాయిక కోర్సులతో పాటు తెలుగు సాహిత్యం, సంగీతం తదితర సబ్జెక్టులతో దాదాపు 30 కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఐఐఐటీల్లోనూ పదో తరగతి మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తున్నారన్నారు. ఇంటర్మీడియెట్‌లో చేరే సమయంలోనే కెరీర్ విషయంలో ఆచూతూచి వ్యవహరించాలని, మన తోటి మిత్రులు చేరుతున్నారనో, కష్టం లేకుండా చదవాలన్న తపన కారణంగానో భవిష్యత్తును పాడు చేసుకోకుండా విద్యార్థులు తమలో నిబిడీకృతమైన సామర్థ్యాలను తట్టిలేపి జీవితంలో స్థిరపడే విధంగా కెరీర్‌ను ప్లాన్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాల్మన్, సుబ్రహ్మణ్య కుమార్, స్మార్ట్ పుర్ ప్రాజెక్టు ఆఫీసర్ కె.శివరామకృష్ణ ,శ్రీనివాస్ రెడ్డి ,దివ్య తదితరులు పాల్గొన్నారు

## కరోనాతో చెస్ ఆడుతున్నాం.. ఎవరు గెలుస్తారో చూద్దాం: ఎయిమ్స్ చీఫ్

(మొదటి పేజీ తరువాయి)

అది మార్పు చెందుతూ మరింత ముదిరింది అని గులేరియా తెలిపారు. మనం చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోలేదు అని ఆయన అన్నారు. 1989–90 సమయంలో ఇన్‌ఫ్లుయెంజా మహమ్మారి సమయంలో ఎలా వ్యవహరించావో, ఇప్పుడూ అలాగే చేస్తున్నామని గులేరియా అభిప్రాయపడ్డారు.

అందరి బాధ్యత

పౌరుల బాధ్యతే కాదు ఇది అందరి బాధ్యత. మహమ్మారి ఇంకా ముగియలేదని చెప్పడం మా బాధ్యత కూడా. డిసెంబర్‌లోనే యూకేలో కొత్త వేరియంట్ వచ్చింది. అది ఎప్పుడో ఒకసారి ఇండియాకు కూడా వస్తుందని తెలుసు. అయినా కరోనా వెళ్లిపోయింది, అంతా బాగుంది అన్న ఓ తప్పుడు సంకేతం ప్రజల్లోకి వెళ్లింది. ఇప్పటికైనా అందరం కలిసి దీనికి ఓ పరిష్కారం కనుగొనాలి అని రణ్‌దీప్ అన్నారు.

## మార్స్‌పై నాసా హెలికాప్టర్ వెనుక మనోడు

(మొదటి పేజీ తరువాయి)

ల్యాండింగ్ పద్ధతులపై పరిశోధనలను నిర్వహించారు. అంతేకాదు ప్లానెటరీ ఎంట్రీ, డిసెంట్, ల్యాండింగ్ (ఈడీఎల్) సిమ్యులేషన్ టెక్నిక్‌లపై ఆయన పని చేశారు. ఆయన నేతృత్వంలోని టీమ్ అభివృద్ధి చేసిన హై–ఫిడెలిటీ ఈడీఎల్ సిమ్యులేటర్‌నే క్యూరియాసిటీ, పర్సీవరెన్స్ రోవర్ మిషన్‌లలో వాడారు.

## మాజీ చైర్మన్ అపార్ట్మెంట్ కే మున్సిపల్ అధికారులు నోటీసులు

**– అధికారులు నోటీసులు పెట్టడంపై రాజుకున్న వివాదం**



చీరాల (ఒంగోలు),ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి: చీరాల మాజీ మున్సిపల్ చైర్మన్ మోదడుగు రమేష్ బాబు నిర్మించిన అపార్టుమెంటుకు ఇది అక్రమ కట్టడం అంటూ మున్సిపాలిటీ అధికారులు నోటీసులు పెట్టడంపై వివాదం రాజుకుంది. స్థానిక స్వర్ణ రోడ్డులో రమేష్ బాబు మరికొందరు కలిసి ఒక అపార్ట్మెంట్ నిర్మించారు. అయితే తాజాగా ఈ అపార్ట్మెంట్లో ఒక ఫ్లోర్ అనుమతి లేకుండా నిర్మించిందని, ఎవరూ ఇందులో ప్లాట్లు కొనరాదంటూ మున్సిపాలిటీ అధికారులు నోటీసులు అంటించారు. నియోజక వర్గ వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ వర్గీయుడైన, రమేష్ బాబు పై ఇది కక్ష సాధింపు చర్యేనని విమర్శలు వెలువెత్తుతున్నాయి. మొదట మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే బలరాం వర్గీయుడైన జెశ్రీనివాసరావు చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఆయన ప్రోద్బలం మేరకే, మున్సిపల్ అధికారులు రమేష్ బాబు ని టార్గెట్ చేశారని ఆమంచి వర్గీయులు ఆరోపిస్తున్నారు. పట్టణంలో ఎన్నో అపార్టుమెంట్లు అనుమతి లేకుండా నిర్మించినవి ఉన్నాయని, వాటన్నింటినీ వదిలేసి మాజీ చైర్మన్ అపార్ట్మెంట్ కే మున్సిపల్ అధికారులు నోటీసులు అంటించడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ వివాదం పెద్దదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.



## ఉద్యమ ఉద్దండుడు బళ్ళారపు రాజారావు మృతి.. ప్రముఖుల నివాళి


విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : రాజ్యాంగ హక్కుల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ ఉద్దండుడు బళ్ళారపు రాజారావు(88) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. రాజారావు మరణ వార్త విన్న వివిధ దళిత,బహుజన సంఘాల నాయకులు రాజారావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఒక హైదరాబాద్ లోనే రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహం ఉండేదని,, కోస్తా ఆంద్రా లో కూడా బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటు చేయాలనే కృతనిశ్చయంతో శ్రమించారని పలువురు నేతలు ఆయన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. రాజారావు చేసిన కృషి ఫలితమే విజయవాడ నగరంలో తొలిసారిగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని కొనియాడారు. విగ్రహం నెలకొల్పిన తర్వాత కుల పోరాటాలకు ప్రాతినిధ్యం వహించకుండా అందరూ కలిసి ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు కోసం పోరాడాలని పిలుపునిచ్చి ఆ దిశగా పోరాటాలు చేసేవారని పేర్కొన్నారు. రాజ్యాంగం పరిరక్షించుకుంటూ రాజ్యాధికారం వైపు పయనించాలని ఆకాంక్షించేవారని,నేటి తరానికి ఆయన ఉద్యమ పోరాట విలువలు అదర్శమని కొనియాడారు. ఆయన భౌతికకాయాన్ని ప్రముఖులు సందర్శించి నివాళులు అర్పించారు.

## కరోనా విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దు: కోన రఘుపతి



బాపట్ల ప్రజా పాలన ప్రతినిధి : కరోనా సెకండ్ వేవ్ విస్తృత స్థాయిలో పెరుగుతున్న వేళ, ప్రతి ఒక్కరూ మాస్క్ తప్పనిసరిగా వాడాలి. కరోనా వ్యాప్తిని అడ్డుకోవాలంటే భౌతికదూరం ఖచ్చితంగా పాటించాలి మన జాగ్రత్తలో మనం ఉంటేనే– కరోనాని కట్టడి చేయగలం!!వాక్సిన్ గురించి అపోహలు వీడండి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వాక్సిన్ వేయించుకోండి!!వాక్సిన్ రెండు డోసులు వేయించామని, నిర్లక్ష్యంగా ఉండొద్దు..ఎవరికైనా కరోనా రావచ్చు, కాబట్టి ప్రతి ఒక్కరు ఇంటి దగ్గరే ఉండి, జాగ్రత్తలు పాటించాలి. అత్యవసరం అయితేనే బయటకి రావాలి. కరోనాపై పోరులో మాస్కు మాత్రమే రక్షణ కవచం, ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించండి!! ప్రతి గడప ప్రతి వీధి తిరుగ్నుతూ ప్రజలను చైతన్య పరిచారు.

# అంధకారంలో సొసైటీ కాలనీ



బెల్లంకొండ,ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని సొసైటీ కాలనీ నందు కొత్త పాలెం గ్రామం వెళ్లే ప్రధాన రహదారి వెంట ఉన్న విద్యుత్ స్తంభాలకు వీధిలైట్లు గత కొన్ని రోజుల నుండి వెలగడం లేదు బెల్లంకొండ కొండకి ఈ కాలనీ దగ్గరగా ఉండటం వల్ల ఆ కొండల నుండి పొలాల నుండి పాములు తేళ్లు నిత్యం ఏదో ఒక చోట కనబడుతూనే ఉన్నాయని కాలనీవాసులు చెబుతున్నారు గతంలో ఈ విధంగానే ఉంటే ఆఫీసర్లకు చెబితే మరమ్మతు చేయించడం జరిగిందని మరల అదే సమస్య రావటంతో సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకుని మరమ్మతు చేయించే విధంగా చర్యలు చేపట్టి వీధిలైట్లు వెలిగే విధంగా చూడాలని కాలనీవాసులు ముక్త కంఠంతో వేడుకుంటున్నారు గతంలో బెల్లంకొండ మండలం లో 12 పంచాయితీలు స్పెషల్ ఆఫీసర్ ల పరిధిలో ఉన్నాయి కాబట్టి 12 పంచాయితీలకు ఒకే ఒక్క ఎలక్ట్రీషన్ ని నియమించుకొని అతనితోనే వీధిలైట్ల మరమ్మతులు చేయించుకునే వాళ్లు కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి పంచాయితీకి సర్పంచులు ఉన్నారు కాబట్టి ప్రతి సచివాలయానికి ఒక ఎలక్ట్రీషన్ ని ఏర్పాటు చేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు అదే విధముగా బెల్లంకొండ ప్రధాన సెంటర్లో హెవి ఎల్ఈడీ లైట్లు అమర్చే విధంగా చూడాలని స్థానికులు చెబుతున్నారు మండలంలో కొన్ని గ్రామాలలో విద్యుత్ స్తంభానికి వీధిలైట్లు 24 గంటలు వెలుగుతూనే ఉంటున్నాయి దీని మీద కూడా వివిధ గ్రామాల సచివాలయ సిబ్బంది చొరవ తీసుకొని సాయంత్రం 6 గంటల నుండి తెల్లవారుజామున 5 గంటల వరకు వెలిగే విధంగా చూసి ఆ తర్వాత ఆఫ్ చేసే విధంగా చొరవ తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## 90 మందికి కరోనా వ్యాక్సిన్‌లి


బెల్లంకొండ (ప్రజా పాలన) మండల కేంద్రంలోని చం ద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఈరోజు 90 మందికి కరోనా వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని పి హెచ్ సి ఇంచార్జ్ మెడికల్ ఆఫీసర్ తెలిపారు 45 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు వయస్సు గల వారికి మరియు 60 సంవత్సరాలు పైబడిన వారికి కూడా వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని నిన్న మిగిలిపోయిన ప్రభుత్వ ఉద్యోగులకు సచివాలయ సిబ్బంది ఈరోజు వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు విస్తరణ అధికారి శిఖ సాంసన్ మాట్లాడుతూ కరోనా వ్యాక్సిన్ పై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించేలా అవగాహన చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వం అనేక ముందస్తు చర్యలను చేపడుతుందని ఆయా అంశాల్లో గ్రామ ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి సిబ్బంది సూపర్వైజర్ భాష శ్రీనివాస రావు ఏ ఎన్ ఎంలు ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

## కర్లపాలెం తహశీల్దార్ కె.మోహన్ రావును ఫోన్లో పరామర్శించిన కోన రఘుపతి



బాపట్ల ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి: కర్లపాలెం తహసీల్దార్ కె.మోహన్ రావు సతీమణి అనారోగ్యంతో ఈరోజు మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి ఆయనను ఫోన్లో పరామర్శించి, ధైర్యంగా ఉండాలి అని ఓదార్చారు.

## మహాలక్ష్మి ఓల్డేజి ఉమెన్ సొసైటీ దాతృత్వంతో సర్వోన్నతుని ప్రార్ధన మందిరానికి స్థలం బహుకరణ ..



నరసరావుపేట, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక క్రిస్టియన్ పాలెంలో మల్లెల మహాలక్ష్మి ఓల్డ్ జి అండ్ ఉమెన్ సొసైటీ మరియు నరసరావుపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు మల్లెల అశోక్ వారి దాతృత్వంతో సర్వోన్నతుని ప్రార్ధన మందిరానికి 2.50 సెంట్లు స్థలాన్ని బహుకరణ ఇచ్చినట్లుగా తెలిపారు . మంగళవారం స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా స్థల డాక్యుమెంట్ ను అందజేశారు . ఈ సందర్భంగా శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 5 లక్షల రూపాయలు విలువ గల స్థలాన్ని ప్రార్ధన మందిరానికి బహుమతిగా ఇవ్వటం సంతోష కరం అని, అశోక్ ను అభినందించారు. మంచి హృదయంతో ఇలాంటి సహాయం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిట్టపల్లి రమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఏ హనీఫ్, స్థానిక నాయకులు పంగులూరి విజయకుమార్, బొమ్మ జయ రావు ,బొమ్మ బాబు, కోటేశ్వర రావు, రుక్మిణి, మేరి బాబు, ప్రసాద్ కంభంపాటి దేవదానం, చల్లగుండ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కోవిడ్ రోగుల కోసం ఐదు హాస్పిటల్స్ లో వైద్యసేవలు:సబ్ కలెక్టర్



నరసరావుపేట, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి: ప్రైవేటు ఆసుపత్రులలో కరోణ రోగుల ట్రీట్మెంట్ కు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ శ్రీవాస్నుపూర్ అన్నారు. సోమవారం స్థానిక సబ్కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇందుకోసం ప్రత్యేకంగా గా టీమ్ లను ఏర్పాటుచేసి పర్యవేక్షిస్తామన్నారు. కరోనా పేషెంట్లకు వైద్యం చేసేందుకు నరసరావుపేట డివిజన్లో ఐదు ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వం నుండి అనుమతి పొందినట్లు తెలిపారు. చిలకలూరిపేటలో కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, నరసరావుపేటలో మహాత్మా గాంధీ హాస్పిటల్ ,శ్రీ దత్త హాస్పిటల్, శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్, చెరుకూరి హాస్పిటల్స్ ఉన్నాయన్నారు. లింగంగుంట్ల జిల్లా ఆసుపత్రిలో 160 పడకలతో కరోనా రోగులకు చికిత్స నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా చిలకలూరిపేట టిడ్కో గృహాలలో 200 పడకలతో కోవిడ్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్లోని హెూటల్స్ ,రెస్టారెంట్లలో సీటింగ్ కెపాసిటీ లో 50% సీట్లతో నిర్వహించాలని సూచించారు. ఎక్కువ శాతం పార్సిల్స్ ని ప్రోత్సహించాలని సూచించారు .డివిజన్లో ప్రజలందరూ కోవిడ్ ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వ అధికారులు సూచించిన మాస్క్, సోషల్ డిస్టెన్స్, చేతులు శుభ్రపరుచుకోవడం వంటివి విధిగా పాటించాలని తెలిపారు. మాస్కు ధరించకుండా బయటకు వచ్చిన వారిపై అపరాధ రుసుము వసూలు చేయబడుతుందని తెలిపారు. వ్యాపారస్తులు కోవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు. డివిజన్లో 45 సంవత్సరాలు దాటిన వారు తప్పనిసరిగా కరోనా వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు.

## అర్హతలేని పరీక్షలు చేస్తే అండర్ సెక్షన్ 303 కింద అరెస్టు చేస్తాం:తాసిల్దార్ ఆర్ రామకృష్ణ

జగ్గయ్యపేట20ఏప్రిల్(ప్రజాపాలన)జగ్గయ్యపేట పట్ట ణంలో రోజురోజుకు పెను మహమ్మారిగా ప్రజ్వరిల్లు తు న్న ఈ తరుణంలో ల్యాబ్ టెక్నీషియన్ లు అం దినకాడికి దోచుకుంటున్నారు ఎలాంటి పరిజ్ఞానం లే కపోయినా కనీసం వారు పరీక్ష చేయడానికి ప్రభుత్వం తరపున వారికి ఎలాంటి అనుమతి పత్రాలు అర్హత లు లేకపోయినా 15 వందల రూపాయలతో దోచు కుంటున్నారు అని జగ్గయ్యపేట తాసిల్దారు కింద ఆ వేదన వెలిబుచ్చారు వెంటనే మీ విధానాన్ని మా ర్చు కోకపోతే మీ పై తగిన చర్యలు తీసుకుని సీజ్ చేయ డం జరుగుతుందని వారు తెలిపారు రేపటి నుండి మీ ల్యాబ్ పై నిఘా పెట్టడం జరుగుతుందని హెచ్చ రించారు ఈ సందర్భంగా జగ్గయ్య పేట మండల రెవె న్యూ అధికారి ఎం రామకృష్ణ మంగళవారం మధ్యా హ్నం రెవెన్యూ కార్యాలయానికి జగ్గయ్యపేట పట్టణం లోని ల్యాబ్ టెక్నీషియన్ లను అందరినీ పిలిపించి వారికి హెచ్చరికలు జారీచేశారు అర్హతలు కలిగిన ల్యాబ్ టెక్నీషియన్ మాత్రమే ల్యాబ్ లో ఉండాలని కోవిడ్ పరీక్షలు చేయడానికి మీకు ఎవ్వరికి అర్హత లేదని ఒకవేళ అలా అతిక్రమించిన వారిపై కేసు పెట్టి చట్టపరమైన చర్య లు తీసుకుంటామని హెచ్చరిం చారు.

# నకిలీ పోలీసుల వేషంలో అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్ట్

## పోలీసు అధికారుల మంటు అమాయక ప్రజలను బెదిరించి నగదు వసూలు చేస్తున్న నకిలీ పోలీసుల ను అరెస్ట్ చేసిన పెడన పోలీసులు

## ఏ.సి.బి. డి.ఎస్.పి. పోలీస్ అధికారుల అవతారం ఎత్తిన ఇద్దరు నఖిలి పోలీసులు అరెస్ట్

## విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన అడిషనల్ ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్



మచిలీపట్నం బ్యూరో 21(ప్రజాపాలన) : కృష్ణ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎం. రవీంద్రనాథ్ బాబు %ఖూా%., గారి ఆదేశాలపై, మరియు అదనపు ఎస్.పి, శ్రీమతి మలిక గర్గ్, ఐపిఎస్, గారి పర్యవేక్షణలో, మరియు బందరు డిఎస్పి, శ్రీ రమేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈరోజు త్రీ ఫిల్లర్ సెంటర్, మచిలీపట్నంలో, బందరు తాలూకా సిఐ ఎన్.కొండయ్య గారికి అందిన రహస్య సమాచారం మేరకు పెడన ఎస్ఐ మురళి మరియు అతని సిబ్బంది తో కలిసి తనిఖీ చేస్తున్న సమయంలో నిందితుడు రోడ్డు పక్కన నిలబడి పోలీసులను యూనిఫాంలో చూసిన అతను ఆ ప్రదేశం నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించగా, వెంటనే బందరు తాలూకా సిఐ మరియు పెడన ఎస్ఐ వెంటనే అలెర్ట్ అయ్యి పెడన సిబ్బందితో కలిసి నఖిలి పోలీసులను పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. పెడన పోలీసు స్టేషన్ పరిధి లో ని కేసులో ముద్దాయి అయిన రాచంపల్లి శ్రీనివాసులు అలియాస్ మంగలి శ్రీను నల్లమడ మండలం, అనంతపురం జిల్లాగా గుర్తించడం జరిగింది. ఇతని వద్ద స్వాధీనం చేసుకున్న నగదు మొత్తం విలువ లక్ష రూపాయలు. మంగలి శ్రీను అను ఇతను 20 ఏళ్ళు నేర చరిత్ర కలిగి ప్రారంభంలో ఇతను చైన్స్ స్నాచింగ్ లు, మోటార్ బైక్లు దొంగతనాలు, గృహ దొంగతనాలు చేస్తూ కదిరి, పూతలపట్టు, పీలేరు, మదనపల్లి, పాకాల, కర్నూలు, తిరుపతి, చిత్తూరు, శ్రీకలహస్తి, తదితర ప్రాంతాల్లో 17 కేసులు నమోదు కాబడి కోర్ట్ కి హాజరుపరిచే సమయంలో జైల్ నుండి తనకు ఎస్కార్ట్ గా వచ్చిన సిబ్బందిని ప్రలోభపెట్టి అనారోగ్యం తో ఉన్నట్టు, హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నట్లు చూపించి కర్నాటక స్టేట్ బెంగుళూరు పట్టణంలో చైన్ స్నాచింగ్ లో పట్టుపడగా కడప ఎస్కార్ట్ సిబ్బంది మరియు జైల్ సిబ్బంది సస్పెన్షన్ కు గురి అయ్యారు. చైన్స్ స్నాచింగ్ కేసులుకు గాను 2009 నుంచి 2013 సంవత్సరం వరకు కడప సెంటర్ జైల్ ల్లో 5 సంవత్సరాలు జైల్ శిక్ష అనుభవించినాడు. 2019 వ సంవత్సరం ప్రారంభంలో బెంగళూర్ లోని రాజాజినగర్, బేగుర్ ప్రాంతాల్లో ఆరు చైన్ స్నాచింగ్ కేసులలో పాల్పడి అరెస్ట్ కాబడినాడు, ఈ కేసులు అనంతరం నగదు సంపాదనకై సరికొత్త ఎత్తుగడగా టెక్నాలజి ఉపయోగించి ఇంటర్ నెట్ లో వచ్చే "డైలీ హంట్" న్యూస్ లోని విశేషాలు చూనస్తూ పోలీసు డిపార్ట్మెంట్ కి చెందిన వ్యక్తి గా ఫోన్ చేస్తూ పోలీసులను, అమాయక ప్రజలను బెదిరించడం, బయపెట్టడం, ఆపై కేసు మాఫీ చేయిస్తానంటు లక్షలు డిమాండ్ చేయడం అతని నైజాంగా మార్చుకున్నాడు.

చేసిన నేర చరిత్ర : 2008 సంవత్సరం లో తంబళ్లపల్లె గ్రామం, చిత్తూరు జిల్లా లో ఒక ఇంటికి వెళ్ళి స్పెషల్ బ్రాంచ్ పోలీస్ అని చెప్పి వాళ్ళ ఇంట్లో బంగారం దొంగ బంగారం ఉందని చెప్పి చీటింగ్ చేసి బంగారం తీసుకోవడం జరిగింది. ప్రకాశం జిల్లా వలేటివారిపాలెం కానిస్టేబుల్ ఖాసిం కు ఫోన్ చేసి రాత్రి పూట బీట్ డ్యూటీ లలో మహిళ పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తున్నట్లు. డి ఐ జి కార్యాలయం నుండి ఫోన్ చేస్తున్నట్లు బెదిరించి 5,00,00 డిమాండ్ చేయగా తిరస్కరించడం జరిగినది. అనకాపల్లి పరిధిలో మహిళలు ఒక హెడ్ మాస్టర్ అసభ్యకరంగా వ్యవహరిస్తున్నట్లు ఇంటర్నెట్ లో వార్త చూసి, అతని ఫోన్ నంబర్ పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి సాధించి ఇంటెలిజెన్స్ ఆఫీసు నుంచి అని ఫోన్ చేసి సస్పెండ్ కాకుండా ఉండాలంటే 50,000 డిమాండ్ చేసి కాజేసాడు. నెల్లూరు లోని ఒక కానిస్టేబుల్ పేకాట కేసులో సస్పెండ్ కాగా, అట్టి కేసును ఎత్తి వేస్తానంటు డబ్బులు డిమాండ్ చేశాడు. 2018 సంవత్సరంలో పీలేరు సబ్ జైల్ లో ఉంటూ స్వీపర్ గా పనిచేసే సంపూర్ణమ్ తో గోల్డ్ ఇస్తానని మాయ మాటలు చెప్పి 1,20,000 రూపాయలు నగదు చీటింగ్ చేశాడు. 2019 జనవరి నెలలో హిందూపురం సబ్ జైల్ వార్డెన్ సస్పెండ్ అవ్వగా డి ఐ జి ఆఫీసు నుంచి అని ఫోన్ చేసి సస్పెండ్ ఎత్తివేస్తాం అని 1,00,000 రూపాయలు డిమాండ్ చేశాడు. 2019 ఏప్రిల్ నెలలో గుంటూరు జిల్లా కి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ - మహిళ పట్ల అసభ్యకరంగా. వ్యవహరిస్తున్నట్లు తెలుసుకుని అతనిని 50,000 డిమాండ్ చేయడం జరిగింది. 2019 సంవత్సరం ఆత్మకూరు మర్డర్ కేసు లో ముద్దాయి నీ తప్పిస్తనని చెప్పి 2,00,000 డిమాండ్ చేసి కాజేశాడు. 2020 సంవత్సరం శ్రీకాకుళం జిల్లా , జే. ఆర్ .పురం పరిధిలో సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ బాబు రేప్ కేస్ లో అరెస్ట్ కాగా డి. ఐ. జి. ఆఫీసు అని చెప్పి 5,00,000 డిమాండ్ చేయగా అతనివద్ద నుండి 4,00,000 కాజేసాడు. 2019 వ సంవత్సరం ప్రకాశం జిల్లా గిద్దలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలక్షన్ డ్యూటీ చెకింగ్ లలో 24 లక్షలు డబ్బు పట్టుకొనగ ఎసిబి డిఎస్పీ. అని ఫోన్ చేసి చెకింగ్ లో పట్టుకున్న డబ్బు ఇప్పిస్తా అని చెప్పి 2,00,000 డబ్బులు కాజెసాడు. నెల్లూరు జిల్లా దాతలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో %వీ=ూ% గారిని 3,00,000 డిమాండ్ చేసిన కేస్ లో,ఆత్మకూరు పరిధిలో ఏసీబీ డీఎస్పీ అని చెప్పి 2,00,000 కాజేసిన కేస్ లో , ప్రొద్దుటూరు వద్ద ఏసీబీ డీఎస్పీ అని చెప్పి 7,40,000 కాజేసిన కేస్ లో అరెస్ట్ కావలసి ఉంది.

వీరు నేరాలకు పాల్పడే విధానం : ఏసీబీ డీఎస్పీ అని, ఇంటెలిజెన్స్ డిఎస్పీ అని, డిఐజి ఆఫీసు నుంచి అని , డీజీపీ ఆఫీసు నుంచి అని ఫోన్ చేసి బెదిరించి , భయపెట్టి డబ్బులు సంపాదించడం అలవాటుగా నేర ప్రవృత్తిగా చేసుకున్నారు. నగదు బదిలీ భాగంగా ఆండ్రాయిడ్ ఫోన్ లు వాడకుండా కీ పాడ్ ఫోన్ లు వాడడం, రోడ్ ల వద్ద పని చేసే చిరు వ్యాపారులతో ఫోన్ మాట్లాడి ఇస్తానని పక్కకు వచ్చి సిమ్ తేసుకుని నేరాలకు ఉపయోగించడం,నేరం జరిగిన వెంటనే ఫోన్ మరియు సిమ్ ను దూరంగా వెళ్ళే ట్రైన్ లో పెట్టీ లోకేషన్లను మార్చి పోలీసులకు దొరకుండ ఉండటం, ఒక నేరానికి ఒక ఫోన్ ఒక సిమ్ ఉపయోగించడం ,మరల వాడక పోవడం,నిరంతరం ఫోన్ లను స్విచ్ ఆఫ్ చేస్తూ లొకేషన్ తెలియకుండా ఇబ్బంది పెట్టడం , రోడ్ మీద వెళ్ళే వ్యక్తులకు, ఆటో డ్రైవర్ లను తన తల్లికి బాగోలేదు, బంధువులకు అనారోగ్యంగా ఉంది అని చెప్పి ఆకౌంట్ నంబర్ తీసుకుని మోసం చేసిన వ్యక్తి వద్దనుండి డబ్బులు వేయించుకుని 1000 ,2000 కమిషన్ ఇచి డబ్బులు తీసుకోవడం ఇతని నేరపంతగా చేస్తూ ఉండటం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు డబ్బులు బదిలీ చేయవద్దు అని, సాంకేతిక విజ్ఞానం పెరిగిన రోజులలో చదువుకున్న వాళ్ళు కూడా మోసపోవడం బాధ గా ఉందని, అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే డబ్బులు వేయడం సరికాదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు

# పీఆర్సీ అమలుకై యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశలవారీగా ధర్నాలు





గోనెగండ్ల ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి: ఉద్యోగ ఉపాధ్యాయులకు పీఆర్సీని అమలు చేయాలని యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి:పి.జిక్రియా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...సోమవారం యుటిఎఫ్ సీనియర్ నాయకులు తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యుటిఎఫ నాయకులు జి.రామన్,జి.బాబు మొదలగువారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీని అమలు చేయకుండా కమిటీలతో కాలయాపన చేస్తూ ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురి చేస్తున్న ప్రభుత్వ మొండి వైఖరి నశించాలన్నారు... కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగులకు పీఆర్సీని అమలు చేస్తామని చెప్పి కమిషన్ పేరుతో వాయిదాల మీద వాయిదాలు వేస్తూ కాలయాపన చేస్తున్నారు..అశుతోష్ మిశ్రా కమిషన్ ను నియమించి మూడు సంవత్సరాలు అయింది అయితే ఆ కమిషన్ ప్రభుత్వానికి పీఆర్సీ నివేదికను సమర్పించి ఆరు నెలలు గడుస్తున్నా పీఆర్సీని ప్రకటించక పోవడం విడ్డురమన్నారు.. ప్రభుత్వ నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ 55%ఫిట్మెంట్ తో 2018 జులై ఒకటి నుండి పీఆర్సీని ప్రకటించాలనే డిమాండ్ తో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(ఏపీ యుటిఎఫ్) ఆధ్వర్యంలో దశలవారి పోరాటాలు

1)ఏప్రిల్ 22న అన్ని మండల కేంద్రాల్లో ధర్నా..

2)ఏప్రిల్ 30న కలెక్టర్ కార్యాలయాల దగ్గర ధర్నా..

3)మే 10వ తేదీన రాష్ట్ర స్థాయిలో నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు...

అందులో భాగంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఏప్రిల్ 22వ తేదీన ఎంపీడీఓ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించబడును కావున అందరూ పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. తదనంతరం ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ నాయకులు చంద్రపాల్, అక్బర్,లింగన్న, మద్దిలేటి మొదలగువారు పాల్గొన్నారు...

# పేద ప్రజల నివాస గృహాలను కూల్చివేయడం అన్యాయం






పిడుగురాళ్ల,ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి:నిరుపేదల గృహాలను కూల్చివేత అన్యాయమని వారికి వెంటనే కూల్చివేసిన గృహాలను నిర్మించాలని మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోదా జాన్ పాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మంగళవారం గుంటూరు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మున్సిపల్ పరిధిలో గల న్యూ బైపాస్ రోడ్డు పక్కన రజక కాలనీలో మున్సిపల్ అధికారులు సిబ్బంది పోలీస్ మరియు ఎలక్ట్రిసిటీ సిబ్బంది సహాయంతో నిరుపేద ఎస్ టి కులాల వారి నివాస గృహాలను సంఘటన స్థలం ను మాల మహానాడు, బిఎస్పి, సిపిఎం, బీసీ సంక్షేమ సంఘం నాయకులు సందర్శించి వాస్తవ ఆవాస్తవాలను బాధితుల నుండి నివాసులైన పెద్దల నుండి సమాచారం సేకరించడం జరిగింది .ఈ సందర్భంగా రాష్ట్ర మాలమహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ గోదా జాన్ పాల్ మాట్లాడుతూ చెరువు పోరంబోకు స్థలంలో సుమారు వది సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న 15 నివాస గృహాలను నిరుపేద ఎస్సీ కులాల వారు రోజువారి వేతనంతో కూలి పనుల వల్ల జీవిస్తున్నవారు అని ఆలోచన లేకుండా ప్రభుత్వ స్థలంను ఆక్రమించి అమ్ముకుంటున్నారు అనే నెపంతో మున్సిపల్ సిబ్బంది పోలీసులు సహాయముతో కూల్చి వేయటాన్ని ఖండించారు.. అదే స్థలములో వారి వారి తాహాతకు కొద్దీ గృహాలు నిర్మించుకొని అదే గృహంలో నివసిస్తూ ఆధార్ కార్డులు రేషన్ కార్డులు ఓటర్ కార్డు అదే చిరునామా కలిగి ఉన్నారని ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ పింఛన్లు లబ్ధిదారులుగా బాధితులు ఉన్నారని సుదీర్ఘ కాలం చిన్న చిన్న గుడిసెలు జీవిస్తున్న గిరిజనులు శాశ్వత గృహ నిర్మాణాలు ఏర్పాటు చేసుకునే క్రమంలో గుడిసెల తొలగించి బేస్ మట్టాలు వేసి గృహాలు నిర్మిస్తున్న తరుణంలో తప్పుడు సమాచారం తో మున్సిపల్ అధికారులు పేద ప్రజల పై మేడం పెట్టి వారి గృహాలను కూల్చివేయడం బాధాకరం అన్నారు. తక్షణమే అదే స్థలంలో వారికి గృహ నిర్మాణాలు ఏర్పాటు చేసుకునేందుకు మున్సిపల్ అధికారులు బాధితులకు సహకరించాలని ప్రక్కనే ఉన్న వాగు నీరు బాధితుల ఇళ్లల్లోకి రాకుండా మట్టి కట్టలు బలంగా వేసి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించడం జరిగింది... స్పందించిన కమిషనర్ మరొకసారి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి ఎస్ పి పార్టీ నరసరావుపేట పార్లమెంట్ కోఆర్డినేటర్ బంకా రాంబాబు కాబ్లర్, గురజాల నియోజకవర్గ అభ్యర్థి సాతులూరి రమేష్, సిపిఎం సిఐటియు నాయకులు శ్రీనివాస రావు, మాల మహానాడు నియోజకవర్గ వినుకొండ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమ్మ తోటి పౌలు, సత్తెనపల్లి మాల మహానాడు నాయకులు గోదా బాల ,శావల్యాపురం మండలం మాల మహానాడు అధ్యక్షులు మాలాప్రోలు ప్రకాష్ ,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కొక్కెర కొండలు ,జన0 పార్టీ జిల్లా అధ్యక్షులు జూలూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు....



# ప్రజాపాలన

**సంపాదకీయం**

బుధవారం 21, ఏప్రిల్ 2021


## సోషల్ మీడియా గొంతు నొక్కే యత్నం

'మోడీ పాలనా కాలం మూల్యం ఎంత?' అన్న పేరుతో నేనొక పుస్తకాన్ని ఇటీవలే పూర్తి చేశాను. అది త్వరలో ప్రచురణకు పోనున్నది. 2014 నుంచీ దేశ ఆర్థిక వ్యవస్థలో, జాతీయ భద్రత విషయంలో, పాలనా వ్యవస్థలో, న్యాయ వ్యవస్థలో జరిగిన పరిణామాలను, వాటికి సంబంధించిన వివరాలను అందులో ప్రస్తావించాను. ఆ పుస్తకం లోని వివరాలను నేనిక్కడ చర్చించబోవడంలేదు. ఆ పుస్తకం రాయడానికి సమాచారం ఎక్కడి నుంచి సేకరించానో చెప్పాలనుకుంటున్నాను. ఆ పుస్తకంలో నేను 85 సార్లు 'ది వైర్' అనే వెబ్‌సైట్ నుంచి, 54 సార్లు 'స్క్రోల్ డాట్ ఇన్' నుంచి ఉటంకించాను. వాటితో పోల్చితే 'టైమ్స్ ఆఫ్ ఇండియా' నుంచి తక్కువగానే (37 సార్లు మాత్రమే) ఉటంకించాను. ఆ పత్రికలో కన్నా ఈ వెబ్ సైట్ల నుండే నాకు కావలసిన సమాచారం ఎక్కువగా లభించడమే ఇందుకు కారణం. మన సాంప్రదాయ వార్తా పత్రికలతో బాటు 'న్యూస్ క్లిక్ ', 'ది న్యూస్ మినిట్', 'ఆల్ట్ న్యూస్' వంటి వెబ్ సైట్లు కూడా గత దశాబ్దంగా ముఖ్యమైన వార్తా సాధనాలయ్యాయి. వీటిలో ఎక్కువ సైట్లను జర్నలిస్టులు నడుపుతున్నారు. విరాళాలతోను, గ్రాంట్లతోను వాటిని కొనసాగించగలుగుతున్నారు. బడా వ్యాపార సంస్థలు గాని, బడా మీడియా సంస్థలు గాని ఈ వెబ్‌సైట్లకు ఏవిధంగానూ తోడ్పడుతున్నది లేదు. బహుశా ఆ వెబ్‌సైట్లలో వచ్చే కంటెంట్ అందుకే విభిన్నంగా ఉంటుంది. సాంప్రదాయ మీడియా చాలా విషయాలకు కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడుతుంది. మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రూ.1200 కోట్లు పత్రికలలో ప్రకటనల కోసం ఖర్చు చేస్తోంది. ఇది కాక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఇంకో రూ.1000 కోట్లు ప్రకటనల కోసం ఖర్చు పెడతాయి. అంటే మీడియాకి నెలకు దాదాపు రూ.200 కోట్లు ప్రభుత్వం ద్వారా లభిస్తుంది. ఇది చాలా ఎక్కువ సొమ్ము. ఊరికే రాదు కదా. ఇది కాక ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే ప్రకటనల బడ్జెట్లు అదనం. కేవలం ప్రకటనలే కాదు. టి.వి స్టేషన్లకు లైసెన్సులు మంజూరు చేయడానికి, ఉచితంగా కాని, సబ్సిడీ ధరకు భూమిని పొందడానికి గాని దిగుమతి చేసుకునే యంత్రాలకు, న్యూస్ ప్రింట్‌కు సుంకాల రద్దు కాని, రాయితీ గాని పొందడానికి ప్రభుత్వం తో వ్యవహరించాల్సి వుంటుంది. ఇక పెద్ద పెద్ద మీడియా సంస్థలైతే వివిధ సందర్భాలలో ప్రధానమంత్రిని గాని, ఇతర కేంద్ర మంత్రులను గాని ఆహ్వానించి ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహిస్తారు (అటువంటి సమావేశాలకు బడా కార్పొరేట్ల నుండి 'స్పాన్సర్‌షిప్' లభిస్తుంది). ఒకవేళ ప్రధాని గాని, ఇతర మంత్రులు కాని ఒకానొక పత్రిక పతాక శీర్షికలో వచ్చిన వార్త పట్ల తమ అసంతృప్తిని వ్యక్తం చేశారనుకోండి. అప్పుడు అటువంటి సమావేశాలకు హాజరు కావడానికి తిరస్కరించే ప్రమాదం ఉంటుంది. అప్పుడు స్పాన్సర్ చేసే సంస్థలు తమ పెట్టుబడికి పూర్తి ప్రతిఫలం రాలేదని పెదవి విరుస్తాయి. ఇన్ని రకాల కారణాల వలన సాంప్రదాయ మీడియా ప్రభుత్వ వ్యతిరేకతను కొని తెచ్చుకోడానికి సిద్ధపడదు. అటువంటి ఒత్తిడి ఏదీ వెబ్ సైట్ల మీద ఉండదు. అందుకే మోడీ ప్రభుత్వం కొత్తగా ఐ.టి నిబంధనలను జారీ చేసింది (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (మధ్యంతర మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక ధర్మాలు) నిబంధనలు, 2021). ఎటువంటి చట్టమూ చేయకుండానే టి.వి ల విషయంలో సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ నియంత్రణ చేపట్టిందో, అదే విధంగా ఇప్పుడు ఇంటర్నెట్ విషయంలో, ఆఖరికి మెసేజ్‌లను కూడా నియంత్రిస్తూ అదుపు చేయడానికి పూనుకుంది. ఈ నిబంధనలు ప్రింట్ మీడియాకు చెందిన ఇ-పేపర్లకు వర్తించవు. కేవలం 'వైర్, స్క్రోల్, న్యూస్ క్లిక్' వంటి వెబ్ సైట్లకు మాత్రం వర్తిస్తాయి. బడా ప్రింట్ మీడియాకు చెందిన ఇ-పేపర్ రూపం లోని వెబ్ సైట్లకు నిబంధనలు వర్తించవు. అంటే తమకు లోబడి వుండే వెబ్ సైట్లను మినహాయించింది ప్రభుత్వం. ఈ నిబంధనలు సాధారణ పౌరులను కూడా నియంత్రిస్తున్నాయి. 'వాట్సప్, సిగల్, టెలిగ్రాం' వంటి యాప్‌ల నిర్వాహకులు అందులో పెట్టిన మెసేజ్ గాని, ఫోటో గాని, కార్టూన్ గాని ఎవరి నుంచి మొదట వచ్చిందో నిర్ధారించవలసి వుంటుంది. అంటే ఒకరి నుండి ఇంకొకరికి మాత్రమే చేరేలా పంపే సమాచారం ఇక ముందు గోప్యంగా ఉండజాలదు. ఎప్పుడైతే గోప్యత ఉండదో, ఆ సమాచారం ఎవరెవరికి ఫార్వర్డ్ చేయబడుతోందో నియంత్రించే వీలు కూడా ఉండదు. వెబ్ సైట్లలో వచ్చే కంటెంట్ ను ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షించడానికి ఈ నిబంధనలు వీలు కల్పిస్తున్నాయి. అంటే ఇదొక సెన్సార్‌షిప్ వంటిదే. ప్రభుత్వం కావాలనుకుంటే ఒకానొక సమాచారాన్ని కాని, మొత్తం వెబ్ సైట్ ను కాని నిలిపివేయవచ్చు. దాంతో ప్రముఖ యాప్‌లన్నీ తమకు తామే స్వీయ నియంత్రణ చేయడం ప్రారంభిస్తున్నాయి. అందువలన మనం ఆ యాప్ ల ద్వారా పంపదలచుకున్న మెసేజ్‌లు మనం చేరాలనుకున్న చోట్లకు చేరకపోవచ్చు. మొత్తం మీద ప్రభుత్వం తాను కోరుకున్న విధంగానే సమాచారం ప్రజలకు పోయేటట్టు, తనకు ఇబ్బందికరమైన విషయాలు, అవి వాస్తవం అయినా సరే, ప్రసారం కాకుండా ఉండేటట్టు చేయడానికే ఈ రూల్స్ ఉపయోగపడతాయి. ఈ పరిణామాలు మన దేశానికి మంచివి కావు. ఈ ప్రభుత్వం అత్యంత శక్తివంతంగా ఉంది. ప్రధాని ఎక్కువ పలుకుబడి కలిగివున్నాడు. ఈ మతవిద్వేష నియంతృత్వాన్ని ఎదిరించి పోరాడవలసిన ప్రతిపక్షాలకు ఇంకా పట్టు చిక్కడం లేదు. ఇటువంటి సమయంలో ఈ దేశంలో ఏం జరుగుతోందో ప్రజలకు నిర్భయంగా చెప్పగలిగే స్వతంత్ర మీడియా చాలా అవసరం. అటువంటి మీడియా ఉనికిలో లేకుండా చేయడానికే ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచిక' (వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్)లో గత ఏడాది మన దేశం 142వ స్థానంలో ఉంది. 2021కి సంబంధించి వచ్చే నెలలో వెలువడనున్న ఆ సూచికలో ఇంకెక్కడ ఉంటామో ఊహించండి!

## కరోనా పుష్కర యాత్ర

'కృష్ణవేణి నర్మద గౌతమి/ గంగా పెన్న యలక తుంగభద్ర/ సహ్యాతనయ యమున సప్త గోదావరీ/ తీరముల మునింగితిని వెలంది...' అంటాడో కతికర్త. తరతరాలుగా నదీ స్నానాలు ఆచరించడం మనకు సుపరిచితమే. పుణ్యం కోసమనో... ఆరోగ్యం కోసమనో నదీ స్నానాలు ఆచరించేది కొందరైతే, సరదాగా నదుల్లో జలకాలాడేవారు మరికొందరు. అలా అదొక ఆచారంగా స్థిరపడిపోయింది. పుష్కరాల సమయంలో నదీతీరాలన్నీ జనసంద్రాలే అవుతాయి. వాస్తవానికి నదీతీరాలు నాగరికతకు పట్టుగొమ్మలు. యవనికపై గొప్పగా వెలుగొందిన నాగరికతలకు పురుడుపోసింది నదీమతల్లులే. నీటి ధారలను చనుబాలు పట్టించి...నాగరికత వైపు అడుగులు వేయించి... బీడుభూములను మాగాణిలు చేసి రాశులకొద్దీ ధాన్యం పండించి... జాతి వికాసానికి జవసత్వాలద్దింది ఈ నదీ మతల్లులే. వారు వీరు అనిలేకుండా అందరికీ ఆదరణే... ఆపేక్షే. అందుకే... మనిషికి జలం ప్రాణాధారం. అందుకే నదులను పవిత్రంగా చూస్తారు... దేవతలను కొలుస్తారు. నదిని దేవతగా పూజించే ఆచారం మనకు అనాదిగా వుంది. నదులకు పుష్కరాలు జరగడమనేదీ చాలాకాలంగా చూస్తున్నాం. ఆ రకమైన నమ్మకానికి పెద్దగా అభ్యంతర పెట్టాల్సింది కూడా లేదు. అయితే, ఆ నదులు దుర్వినియోగం కాకుండా కాపాడుకోవడం కూడా మన బాధ్యత. ఆ బాధ్యతను విస్మరించిన మనిషి జీవితం... కాలగమనంలో నదికి దూరంగా జరిగిపోయింది. నదులకు పుష్కరాలొచ్చాయంటూ... పన్నెండు రోజుల పాటు జరుపుతారు. నదీ జలాలను కాపాడటానికి పుష్కరాలను ప్రారంభించారా? లేదా మరేదైనా కారణం వుందా? అనేది పక్కన పెడితే... నదుల పేరుతో ప్రజల నమ్మకం మీద, సెంటిమెంట్ మీద ఆడుకుంటున్నారు. గంగాయాత్ర పేరుతో దేశమంతా గంగాజలాన్ని తిప్పారు. ఎ.పి రాజధాని అమరావతి శంకుస్థాపనకు కూడా గంగాజలం తెచ్చామంటూ ప్రధాని హడావుడి చేశారు. గంగానది చుట్టూ వున్న పరిశ్రమలు, పరీవాహ ప్రాంతంలోని నగరాలు, పట్టణాల వ్యర్థాల వల్ల ఏర్పడుతున్న కాలుష్యాన్ని నివారించడానికి చర్యలేవీ తీసుకోలేదు. గంగానది రక్షణ కోసం కేంద్రప్రభుత్వం ఒక మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేసింది. ఇన్ని చేసినా గంగానది పరిరక్షణ ఎక్కడా జరగలేదు. కానీ ఆ సెంటిమెంట్‌ని మాత్రం పూర్తిగా వాడేస్తున్నారు. జనాల నమ్మకాల్ని రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారు. రెండోదశ కరోనా ప్రపంచాన్ని హడలెత్తిస్తోంటే... ఉత్తరాఖండ్ లోని హరిద్వార్‌లో గంగానది ఒడ్డున పెద్దఎత్తున కుంభమేళా నిర్వహిస్తున్నారు. పవిత్ర స్నానాల కోసం లక్షలాది మంది యాత్రికులు ఒకే చోట చేరుతున్నారు. వీరంతా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారే. వీరు వారి స్వస్థలాలకు వెళ్లి ఎంతమందికి కరోనా అంటిస్తారో తెలీదు. ఈ యాత్రికులు ఇతర రాష్ట్రాలకు కరోనా వాహకాలుగా మాత్రం మారుతున్నారు. 'కుంభమేళా నుండి తిరిగి వచ్చిన యాత్రికులు తమ సొంత రాష్ట్రాల్లో కరోనా వైరస్‌ను ప్రసాదంలా పంపిణీ చేస్తున్నారని' ముంబయి మేయర్ సైతం వ్యాఖ్యానించారు. ఈ మహమ్మారి గాలి ద్వారానూ వ్యాపిస్తున్నట్లు అంతర్జాతీయ మెడికల్ జర్నల్ 'ది లాన్సెట్'లో ప్రచురించింది. వైరస్ సోకిన వ్యక్తి ఉచ్ఛ్వాస నిశ్వాసల వల్ల వైరస్ గాలిలోకి వెళుతుంది. ఇతరులు ఆ గాలిని పీల్చినప్పుడు వారికి వైరస్ సోకుతుందని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాకు చెందిన ఏరోసల్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ కింబర్లీ ప్రాథర్ చెబుతున్నారు. ఈ రకంగా కరోనాను ప్రసాదంలా పంపిణీ చేస్తోంది సాక్షాత్తూ కేంద్రప్రభుత్వమే. కడపలోని ఒంటిమిట్ట దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలను నిషేధించిన కేంద్రం... లక్షలాది మందితో నిర్వహించే కుంభమేళాకు మాత్రం నీరాజనాలు పడుతోంది. ఒంటిమిట్టకు కరోనా అడ్డొస్తే... కుంభమేళాకు ఎందుకు హారతులు పడుతున్నారు? వీరు నమ్ముతున్న మతానికో, రాముడికో విశ్వాసంగా వుండాలి కదా! అలా కానప్పుడు నీ మతానికే నువ్వు ద్రోహం చేస్తున్నట్లు కాదా..! మరోవైపు వేలాదిమంది రైతులు దీక్షలు చేస్తుంటే కరోనా పేరుతో శిబిరాలను ఖాళీ చేయాలని హుకుం జారీ చేస్తున్నారు. మరి... కుంభమేళా యాత్రికుల వల్ల కరోనా విజృంభించదా? ఎందుకీ వ్యత్యాసం? ఏమిటీ రాజకీయం? 'సకల తీర్థములను సకల యజ్ఞంబుల/ తలలు గొరుగుకున్న ఫలము కలదె?' అని వేమన అంటాడు. నేడు కరోనాను పారదోలడం దేశానికి... ప్రభుత్వాలకు, ప్రజలకు తక్షణ కర్తవ్యం.

## బైడెన్ ఉద్దీపన పథకం - లోటుపాట్లు

ఇటీవల అమెరికా అధ్యక్షుడు బైడెన్ లక్షా తొంభై వేల కోట్ల డాలర్ల ఉద్దీపన పథకాన్ని ప్రకటించాడు. అమెరికా ఆర్థిక వ్యవస్థతోపాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కూడా కోలుకునేలా చేయాలన్న ఆశ ఈ పథకం వెనుక ఉంది. గత ఏడాది ట్రంప్ రెండు లక్షల కోట్ల ప్యాకేజిని ప్రకటించాడు. ఆ తర్వాత డిసెంబరు 2020లో మరో తొంభైవేల కోట్ల డాలర్ల సహాయ ప్యాకేజిని ప్రకటించారు. ఆ వెనువెంటనే వచ్చింది ఈ బైడెన్ ప్యాకేజి. కేవలం కరోనా మహమ్మారి ప్రభావం నుండి ప్రజలను ఆదుకోవడమే గాక అమెరికా ఆర్థిక వ్యవస్థ ఒక కొత్త ఊపు అందుకోవాలన్న లక్ష్యంతో ఈ ప్యాకేజి వచ్చింది. గతంలో ట్రంప్ అమెరికన్ మార్కెట్ లోకి విదేశీ దిగుమతులను నియంత్రిస్తూ చేపట్టిన రక్షణాత్మక చర్యల కారణంగా ఏర్పడిన ప్రతికూల పరిస్థితులను అధిగమించడమేగాక ఈ ప్యాకేజీల ద్వారా మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావం కలిగించగలుగుతామని ఆశిస్తున్నారు. అదే సమయంలో అమెరికా ద్రవ్య లోటు రెండవ ప్రపంచ యుద్ధానంతర కాలంలో ఎన్నడూ లేనంత గరిష్ట స్థాయికి చేరుకోనుంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దీర్ఘకాలం వృద్ధి చెందుతూ వచ్చింది. ప్రభుత్వ వ్యయం పెంచడం ద్వారా ప్రభుత్వాలు చురుకుగా జోక్యం చేసుకోవడం వలనే ఇది సాధ్యపడింది. ఆ తర్వాత ద్రవ్య పెట్టుబడి అంతర్జాతీయంగా ఎక్కడ కావాలనుకుంటే అక్కడికి సంచరించడం మొదలైంది. ఈ ధోరణి ప్రారంభం అయ్యాక ఇక ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం నేరుగా వ్యయాన్ని పెంచడం కొనసాగలేదు. ద్రవ్యలోటు ఎక్కువగా ఉండడం, సంపన్నులపై అధిక పన్నులు విధించడం – ఈ రెండూ ద్రవ్య పెట్టుబడికి రుచించవు. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆదేశాలను కాదని వ్యవహరించగల సత్తా మూడవ ప్రపంచ దేశాల ప్రభుత్వాలకు లేదు. ఒక వేళ ధిక్కరించి నిలబడితే తమ దేశం నుండి పెట్టుబడులు క్షణాల్లో విదేశాలకు తరలిపోతాయన్న భయం వాటికి ఉంది. ఆ విధంగా విధానాల రూపకల్పనలో అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి నిర్ణయాత్మకం అయింది. అమెరికా మీద మాత్రం ఇటువంటి ఒత్తిళ్లు ఏమీ లేవు. అమెరికన్ డాలరు దాదాపు బంగారంతో దీటైన మార్పిడి సాధనంగా పరిగణించబడడం దీనికి కారణం. ఎక్కువమంది తమ ధనాన్ని డాలర్లలో దాచుకుంటారు. అందుచేత అమెరికా నుండి పెట్టుబడులు ఎక్కడికో తరలిపోతాయన్న భయం లేదు. కాని దీనివలన మరో సమస్య వచ్చింది. ఇతర దేశాల కరెన్సీలు డాలరుతో పోల్చినప్పుడు బలహీనం కావడంతో ఆ దేశాల సరుకులు చౌకగా లభిస్తున్నాయి గనుక ఇతర దేశాల సరుకులకు అమెరికాలో డిమాండ్ పెరిగింది. మరోపక్క ఇతర దేశాలు అమెరికన్ డాలర్ల నిల్వలను పెంచుకోవడం కూడా పెరిగింది. ఈ విధమైన ధోరణుల వలన అమెరికా విదేశీ రుణం పెరిగింది. పైగా ఉపాధి అవకాశాలు అమెరికా నుండి ఇతర దేశాలకు తరలిపోయాయి. ఈ ధోరణులను అరికట్టేందుకే ట్రంప్ కొన్ని 'రక్షణాత్మక' చర్యలను చేపట్టాడు. ఆ చర్యల ఫలితంగా అమెరికాకు వచ్చే విదేశీ దిగుమతులు తగ్గి అమెరికన్ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుందని, అందువలన ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశించారు. కాని, ఇటువంటి రక్షణాత్మక చర్యల అనంతరం కూడా అమెరికన్ వ్యాపార లోటు (ఎగుమతులు తక్కువై, దిగుమతులు ఎక్కువ అయినప్పుడు వ్యాపార లోటు ఏర్పడుతుంది) పెరుగుతూనే వుంది. అంటే అమెరికన్లు ఇంకా విదేశీ దిగుమతుల పైనే ఆధారపడుతున్నారు. అయితే బైడెన్ ఇప్పుడు ప్రకటించిన ఉద్దీపన పథకంతోబాటు ఎటువంటి అదనపు రక్షణాత్మక చర్యలనూ ప్రస్తుతానికి చేపట్టలేదు. ఇది గమనార్హం. అమెరికాలో ప్రకటించిన ఉద్దీపన పథకాల తరంగాలు భారత దేశానికి కూడా తాకుతాయని, అమెరికాలో పెరిగే డిమాండ్ వలన దానికనుగుణంగా భారతీయ సరుకులకు అక్కడ డిమాండ్ పెరిగి మన ఎగుమతులు పెరుగుతాయని ఇక్కడ కొంతమంది పరిశీలకులు ఆశిస్తున్నారు. అయితే ఇక్కడ ఒక మౌలికమైన తేడా ఉంది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రభుత్వాల జోక్యంతో పెరిగిన ప్రభుత్వ వ్యయం వలన ఇతర దేశాల మీద ఆ ఆర్థిక తరంగాల ప్రభావం పడిన పరిస్థితులు వేరు. అప్పటికి ద్రవ్య పెట్టుబడి అంతర్జాతీయ స్వభావాన్ని సంతరించుకోలేదు. ఇప్పుడు అది అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి అయింది. ఇలా మారినందువలన ప్రతీ దేశమూ తన వడ్డీ రేట్లను అమెరికా దేశపు వడ్డీ రేట్లతో ముడిపెట్టుకోవాల్సి వుంటుంది. అమెరికా బదులు ఇండియాలో పెట్టుబడి పెట్టాలంటే కొంత ఎక్కువ రిస్క్ తీసుకోవాలి. అటువంటి రిస్క్ ఉన్నప్పటికీ ఇండియాలో పెట్టుబడి పెట్టడానికి ఎవరైనా సిద్ధపడాలంటే అమెరికన్ వడ్డీ రేట్లకన్నా ఇక్కడ వడ్డీ రేట్లు గణనీయంగా ఎక్కువగా ఉండాలి. ఒకవేళ వడ్డీ రేట్లను గనుక తగ్గిస్తే ఇక్కడికి వచ్చిన పెట్టుబడులు బైటకు తరలిపోయే ప్రమాదం ఉంటుంది. గత కొంత కాలంగా అమెరికన్ ప్రభుత్వం తన ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహం ఇవ్వడానికి వడ్డీ రేట్లను తగ్గిస్తూ వచ్చింది. ఆ క్రమంలో అక్కడ వడ్డీ రేటు దాదాపు 'సున్నా' కి చేరింది. ఇప్పుడు మళ్ళీ ప్రత్యక్షంగా ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం వలన ఎంతో కొంత ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దానివలన అక్కడ వడ్డీ రేట్లు పెరుగుతాయి. ఇప్పటికే ఆ ధోరణి కనపడుతోంది. అక్కడ పెరిగే వడ్డీ రేట్లకు తగినట్టు ఇక్కడ ఇండియాలో వడ్డీ రేట్లు పెంచాల్సి వుంటుంది. ఇప్పటికే మనం విదేశీ బాండ్ల మీద (ముఖ్యంగా అమెరికన్ బాండ్ల మీద) అధిక వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. ఆ వడ్డీ రేట్లను తగ్గించడం, లేదా కనీసం పెరగకుండా చూసుకోవడం ఎలా అని రిజర్వు బ్యాంకు ఇప్పటికే నానా తిప్పలూ పడుతోంది. ఇప్పుడు అమెరికాలో పెరిగే వడ్డీ రేట్లకు అనుగుణంగా ఇక్కడ మరింత పెంచాల్సి వచ్చేట్టుంది. వడ్డీ రేట్లు ఎక్కువగా ఉంటే అంత వడ్డీకి రుణాలు తీసుకుని మరీ పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకొస్తారు? దీని ఫలితంగా మన దేశంలో పెట్టుబడులు పెట్టడం తగ్గిపోతుంది. బైడెన్ ఉద్దీపన పథకం ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది. దీనిగురించి అమెరికన్ వర్గాల్లో చాలా వేడిగా చర్చ సాగుతోంది. మితవాదులు ఇలా ద్రవ్యోల్బణం పెరగడం మంచిది కాదని భావిస్తూంటే వామపక్షం వైపు కాస్త మొగ్గు చూపుతున్న వాళ్ళు ఆ వాదనను కొట్టిపడేస్తున్నారు. ఏదేమైనా ఆ చర్చ అంతా అమెరికాలో తలెత్తబోయే ద్రవ్యోల్బణం గురించే తప్ప ఆ ఉద్దీపన ఫలితంగా ఇతర దేశాలలో కలగబోయే ద్రవ్యోల్బణం గురించి మాత్రం కాదు. అమెరికాకు వివిధ రకాల ముడి సరుకులను సరఫరా చేసే భారతదేశం, ఇతర మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం ప్రభావం ఏవిధంగా ఉంటుందన్నది మనకు చాలా ముఖ్యం. ద్రవ్యోల్బణం పెరిగితే అన్ని వస్తువుల ధరలూ పెరిగినట్టే ముడిసరుకుల ధరలు కూడా పెరుగుతాయి. ఆ ముడిసరుకులను సరఫరా చేసే దేశాల్లోనూ వాటి ధరలు పెరుగుతాయి. మనం ఉత్పత్తి చేసే సరుకులకు ఎక్కువ రేటు లభిస్తున్నప్పుడు మనం అటువంటి రంగాల్లో పెరిగిన డిమాండ్ కు అనుగుణంగా ఉత్పత్తి పెంచడానికి అదనంగా పెట్టుబడులు పెట్టాలి. ప్రభుత్వమే ఆ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలి. కాని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రభుత్వం ఆ విధంగా పెట్టుబడులు పెట్టడానికి అనుమతించదు. ప్రభుత్వ పెట్టుబడుల వలన ద్రవ్యోల్బణం పెరిగిపోతుందని, ఆ విధంగా పెరగడానికి అనుమతించకూడదని అది నిర్దేశిస్తుంది. దానిని మన ప్రభుత్వం అమలు చేసి తీరాలి. కనుక అదనంగా ఉత్పత్తి పెరగదు. జరిగిన ఉత్పత్తి లోనే ఎగుమతులకు ఎక్కువ భాగాన్ని కేటాయించవలసి వుంటుంది. అప్పుడు దేశీయంగా వినిమయానికి లభించే భాగం తగ్గిపోతుంది. అంటే దేశీయ మార్కెట్ కుదించుకుపోతుంది. రెండవ ప్రపంచ యుద్ధానంతర కాలంలో ఇటువంటి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పెత్తనం లేనందున ఆ కాలంలో మన సరుకులకు అంతర్జాతీయంగా పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ఇక్కడ ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం తన వ్యయాన్ని మరింత పెంచగలిగింది. అప్పుడు మన ఆర్థిక వ్యవస్థ కూడా ఊపుగా పెరిగింది. అంటే అమెరికాలో అప్పుడు అమలు చేసిన ఉద్దీపన ప్రపంచం మొత్తంగానే ఆర్థిక ఉద్దీపనకు తోడ్పడింది. కాని ఇప్పుడు ఆవిధంగా జరగడానికి అవకాశం లేదు. ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం ద్వారా ఆర్థిక ఉద్దీపనకు సహకరించాలని కీన్స్ ఆనాడు చెప్పాడు. దానితోబాటు ద్రవ్య పెట్టుబడి ప్రధానంగా జాతీయ స్వభావం కలిగివుండాలని కూడా చెప్పాడు. కాని ఇప్పుడు ఈ రెండో అంశాన్ని విస్మరించారు. నయా ఉదారవాద పెట్టుబడిదారీ విధానం ప్రస్తుత ప్రపంచాన్ని ఈ సుదీర్ఘకాలపు సంక్షోభంలోకి నెట్టింది. దీనివెనుక ద్రవ్యపెట్టుబడి అంతర్జాతీయం కావడం అనేది ప్రధాన పాత్ర పోషిస్తోంది. దాని పెత్తనం అదే విధంగా కొనసాగుతున్నంత కాలమూ ప్రభుత్వాలు ఆర్థిక వ్యవస్థల్లో నేరుగా జోక్యం చేసుకోవడమూ సాధ్యం కాదు, అవి ఆ విధంగా జోక్యం చేసుకోకుండా ఉన్నంత కాలమూ ఆర్థిక వ్యవస్థలు కోలుకోవడమూ సాధ్యం కాదు. అమెరికా వంటి సంపన్న దేశాలకు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పెత్తనం ఏ విధంగానూ ఒక సమస్యగా ఉండదు. తమలో తాము సమన్వయం చేసుకుంటూ వ్యవహరించే ఇతర సంపన్న దేశాలకూ సమస్య ఉండదు. కాని మూడో ప్రపంచ దేశాల పరిస్థితి అటువంటిది కాదు. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పెత్తనాన్నుంచి విడివడి స్వతంత్రంగా ఆర్థిక విధానాలను రూపొందించుకోగలిగినప్పుడే వాటికి ఏదైనా దారి దొరుకుతుంది. కాని బైడెన్ ప్యాకేజి అటువంటి ప్రతిపాదన ఏదీ చేయలేదు. ఒకవైపు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పెత్తనం మూడో ప్రపంచ దేశాల పైన కొనసాగుతూండగానే, మరోవైపు తన ప్యాకేజిని అమలు చేస్తే గతకాలంలో లాగే కీన్షియన్ డిమాండ్ మేనేజిమెంట్ చేయవచ్చని, అది అన్ని దేశాలకూ ప్రయోజనకరంగా ఉండగలదని బైడెన్ భావిస్తున్నాడు. నిజానికి బైడెన్ ప్యాకేజి అమలు జరిగితే సంపన్న దేశాలకు, మూడవ ప్రపంచ దేశాలకు మధ్య అంతరం మరింత పెరుగుతుంది. సంపన్న దేశాలలో వృద్ధి సాధ్యపడుతుంది. కాని మూడవ ప్రపంచ దేశాలు మరింత తీవ్ర నిరుద్యోగంతో, మరిన్ని ఎక్కువ పొదుపు చర్యలతో చిక్కుల్లో పడతాయి. ఐఎంఎఫ్ అనుసరించే వివక్షాపూరిత విధానాల పర్యవసానమిది. ఒకవేళ ఐఎంఎఫ్ లేకపోయినా సంపన్న దేశాలు తమ ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడానికి ఇటువంటి మార్గాలనే అనుసరిస్తాయి. బైడెన్ ప్యాకేజి సదుద్దేశంతోటే వచ్చింది. దానికి సంపన్న దేశాలలోని వామపక్షాల మద్దతూ ఉంది. కాని ఈ వామపక్షాలు మూడో ప్రపంచ దేశాలు ఎటువంటి చిక్కులను ఎదుర్కొనబోతున్నాయో అది కూడా కాస్త ఆలోచించాలి కదా.





# పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్‌గా గూడూరు సీతామహాలక్ష్మి

విశాఖపట్నంఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి: బహుజనులకు రాజ్యాధికారం అన్న ఏకైక లక్ష్యంతో ఏర్పాటైన పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ గా గూడూరు సీతామహాలక్ష్మిని నియమించినట్లు పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యారావు తెలిపారు. విశాఖపట్నం స్నేహ ఆఫీసులో జరిగిన పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జోనల్ సమావేశం నకు ముఖ్య అతిథి గా పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డా.కె.శివ భాగ్య రావు బహుజన గారు హాజరయ్యారు...ఈ సమావేశం లో ఆయన పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి సిడబ్ల్యూసి మెంబర్ గా ఉన్న గూడూరి సీతామహాలక్ష్మి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంఛార్జి గా నియమిస్తూ నియమాక పత్రం అందజేశారు ..రాష్ట్ర కమిటీ,జోనల్ కమిటీ,పార్ల మెంట్ కమిటీ ,అసెంబ్లీ కమిటీ ,మండల కమిటీ లను నియమించే బాధ్యతను పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ డా.ప్రత్యూష సుబ్బారావు గారితో పాటు గూడూరి సీతామహాలక్ష్మీకి కూడా అప్పగించారు .. ఈ సందర్భంగా గూడూరి సీతామహాలక్ష్మీ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారమే లక్ష్యం గా పనిచేసే పూలే అంబేద్కర్ వాదులు, ప్రగతి శీల సామాజిక ఉద్యమ కార్య కర్తలందరు వారి వారి జిల్లాల్లో ఏదో ఒక కమిటీ లో బాధ్యత తీసుకుని అంకిత భావంతో పని చెయ్య వల సిందిగా ఆహ్వానిస్తున్నానన్నారు.

ఈ సమావేశం లో విశాఖ పార్ల మెంట్ కమిటీ బాధ్యత తీసుకున్న బిఆర్.యాదవ్‌ని, అరకు పార్లమెంటరీ కమిటీ కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించిన జికె. బాబుని హృదయ పూర్వకంగా గా అభి నందిస్తున్నానని తెలిపారు..పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జాతీయ కన్వీనర్ డా.కె.శివ భాగ్య రావు గారు నాపై ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు తెలుపుతున్నానని ..నా ఈ బాధ్యతలను సోదరుడు ప్రత్యూష సుబ్బారావు గారితో కలిసి బహుజన రాజ్యాధికార లక్ష్యం కోసం అంకితమై పనిచేస్తానని పేర్కొన్నారు.

## బెల్లంకొండ సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో: డీజే.నాయక్



బెల్లంకొండ:,ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలో లోని బెల్లంకొండ సచివాలయాన్ని ఎం డి ఓ డీజే నాయక్ తనిఖీ నిర్వహించడం జరిగింది కార్యాలయంలో రికార్డ్స్ మరియు హాజరు పట్టిక తనిఖీ చేశారు కార్యాలయంలో కొవిడ్-19 నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు గ్రామ సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు అందరూ కలిసి గ్రామంలో మాస్కే- కవచం సామాజిక దూరం పాటించాలి తరచుగా చేతులు శుభ్రపరచుట అనే మూడు నిబంధనల్ని తప్పకుండా గ్రామ ప్రజలు పాటించే విధంగా విస్తృత ప్రచారం ప్రచార అ వాహనాల ద్వారా నిర్వహించాలని మరియు దుకాణాలు మార్కెట్లో వద్ద ప్రజలు మా స్కూలు ధరించడం సమదూరం పాటించడంలేదని తన దృష్టికి వచ్చిందని ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి సమ దూరం పాటిస్తూ నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయాలని లేనిపక్షంలో కొట్టు యజమానులు అలాంటి వాళ్లకి వస్తువులు ఇవ్వరాదని తెలిపారు ప్రతి మార్కెట్ లో దుకాణాల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్కరూ మాస్క్ నిబంధనలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని కార్యదర్శిని సిబ్బందిని సూచించారు ఈ కార్యక్రమంలో బెల్లంకొండ కార్యదర్శి దుర్గారావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని ఆసుపత్రులలో 50 శాతం బెడ్స్ కోవిడ్ బాధితులకు:మంత్రి వెలంపల్లి

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి:జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో 50 శాతం బెడ్స్ కోవిడ్ బాధితులకు అందుబాటులో తీసుకువచ్చి, వైద్య సేవలు అందేలాగా చూడాలని దేవాదాయ శాఖామంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు స్పష్టం చేశారు.స్థానిక కలెక్టరు క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి కోవిడ్ కేసులపై మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోని ఆసుపత్రులలో 50 శాతం బెడ్లు ఆరోగ్యశ్రీ సేవలు అందించేందుకు తప్పనిసరి చేయాలని, ఇందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. సెకండ్ వేవ్ కోవిడ్ కేసులు వలన ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయని, ప్రజలను మరింత అప్రమత్తం చేయాలన్నారు. కోవిడ్ కేసులను హాస్పటల్ లలో జాయినింగ్ చేసుకోవడంలోనూ, పరీక్షలు నిర్వహించడానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఇందుకోసం జిల్లా స్థాయి మోనటరింగ్ కమిటీ ద్వారా పర్యవేక్షణ చేపట్టాలన్నారు. వైద్యచికిత్సకోసం వచ్చేవారికి ఆరోగ్యశ్రీ ద్వారా సేవలు పూర్తి స్థాయిలో అందించడంతో పాటు కోవిడ్ కేసులతో పాటు ఇతర సాధారణ కేసులను కూడా చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. తదుపరి సమావేశం నాటికి ఏఏ ఆసుపత్రులలో ఎంతమంది పేషెంట్లకు చికిత్స చేసారు, కోవిడ్ కు సంబంధించి ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు అందించారు, పేషెంట్ పేరుతో సహా వివరాలు

**కోవిడ్ బాధితులకు వ్యాధి తీవ్రత మేరకు వైద్యసహాయం అందించాలి**
**అధికారుల పర్యవేక్షణతో పాటు పరిస్థితిని నిరంతరం సమీక్షించుకోవాలి**



అందించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో మరిన్ని బెడ్లను అందుబాటులోనికి తీసుకురావాలని, తక్కువ ప్రమాదస్థాయి ఉండే రోగులకు హోమ్ ఐసోలేషన్ పట్ల అవగాహన పెంచాలని మంత్రి తెలిపారు. ఆక్సిజన్, ఇతర అత్యవసర మందులను తగినంతగా సిద్ధం చేసుకోవాలని సూచించారు.బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో కోవిడ్ పేషెంట్ల నుండి అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, దీనికి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన రేట్ల వివరాలను ఆయా ఆసుపత్రుల్లో ప్రదర్శించాలన్నారు. ఐవి ప్యాలెస్ వంటి భవనాలను కోవిడ్ కేర్ సెంటర్లుగా మార్చి ప్రజలకు మేలైన వైద్యసహాయం అందించాలన్నారు. ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు కోవిడ్ పట్ల అలక్ష్యం వద్దన్న వివరాలతో చైతన్యం తీసుకురావాలన్నారు.జిల్లా కోవిడ్ స్పెషల్ ఆఫీసర్, ముఖ్య కార్యదర్శి కె. సునీత మాట్లాడుతూ మనముందు కోవిడ్ నియంత్రణకు ప్రజలను అప్రమత్తం చేయాల్సిన లక్ష్యం ఉ ందన్నారు. ఇందుకోసం అధికారులు ప్రత్యేకంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని లక్ష్యసాధనలో విజయం సాధించాల్సి ఉందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్న ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా సేవలు అందిస్తూ కూడా వ్యక్తి గతంగా రోగుల నుండి కూడా ఫీజులు వసూలు చేస్తున్న సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయన్నారు. కృష్ణాజిల్లా యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేస్తూ అటువంటివాటి పై కేసులు నమోదు చేయడం హర్షణీయం అన్నారు. కోవిడ్ తీవ్రత దృష్ట్యా ఆన్ లైన్ ద్వారా సమీక్షా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. గతంలో కోవిడ్ ఆసుపత్రులుగా సేవలు అందించిన ఆసుపత్రులకు ఫైర్ అనువుతులకు సంబంధించి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతిపాదనలు పంపాలన్నారు.జిల్లా కలెక్టరు ఏ.యండి. ఇంతియాజ్ మాట్లాడుతూ ఖచ్చితత్వంతోనూ, సేవాదృక్పధంతోనూ టీమ్ కృష్ణా పనిచేస్తున్నదని హామీ ఇచ్చారు. కోవిడ్ నిబంధనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ మార్గదర్శకాల మేరకు మాస్క్ లు ధరించని వారి నుంచి అపరాధ రుసుంను వసూలు చేస్తున్నామన్నారు. మాల్స్ లో రూ. 1000/-లు, సినిమాధి యేటర్లు, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్స్ వద్ద రూ. 500/- లు, బహిరంగ ప్రదేశాల్లో రూ. 100/-లు మాస్క్ ధరించనివారి నుండి, మార్గదర్శకాలు పాటించని వారి నుండి అపరాధ రుసుం వసూలు చేస్తున్నామన్నారు. జిల్లా కోవిడ్ సమన్వయ కమిటీ సమావేశంలో ప్రజాప్రతినిధులు సూచించిన సూచనలు మేరకు బహిరంగ ప్రదేశాల్లో, రద్దీ ప్రదేశాల్లో కోవిడ్ నిబంధనలను పాటించే దిశలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 104 నెంబరుకు ఫోన్ చేస్తే కోవిడ్ కు సంబంధించిన అన్ని సేవలను, సూచనలను ఇవ్వడం జరుగుతోందని కలెక్టరు అన్నారు. జిల్లాలోని కోవిడ్ కేసుల వివరాలను, అందిస్తున్న వైద్య సేవలను సమావేశంలో వివరించారు. త్వరలోనే 3వ వ్యాక్సిన్ కూడా అందుబాటులోనికి వస్తున్నదని, జిల్లాలో నిర్దేశించుకున్న ఫ్రంట్ లైన్ వారియర్స్ లో 94 శాతం మందికి వ్యాక్సినేషన్ పూర్తి చేశామన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టరు (రెవెన్యూ) డా. కె. మాధవిలత, జెసి (అభివృద్ధి) యల్. శివశంకర్, వియంసి కమిషనరు వి. ప్రసన్న వెంకటేష్, డిసిపి హర్షవర్ధన్ రాజు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డా. యం. సుహాసిని, డా. శివప్రసాద్, డా. జ్యోతిర్మణి, డా. జి. గీతాభాయి, డా. నవీన్, డా. బాలసుబ్రహ్మణ్యం, పిన్నమనేని సిద్ధార్థ కాలేజీ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి మండలంలో కొత్త ఆంక్షలు

సత్తనపల్లి,ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి:సత్తెనపల్లి మండలంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 21 వ తేదీ బుధవారం నుండి ఉదయం 6 గంటలు నుండి అన్ని రకాల దుకాణాలు (మందుల షాపులు తప్ప) సాయంత్రం 6 గంటలు వరుకు మాత్రమే నిర్వహించాలని కోవిడ్ ఇన్సిడెంట్ కమాండర్ సత్తెనపల్లి తహశీల్దార్ రమణ కుమారి తెలిపారు.ప్రతి దుకాణం ముందు భౌతిక దూరం ఉండేలా చూడాలని, మాస్క్ ధరించిన వారికి మాత్రమే విక్రయాలు జరపాలి అని అన్నారు. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని సూచించారు.

## అక్రమ మద్యం పట్టివేత



పెనుగంచిప్రోలు ఏప్రిల్ 20(ప్రజా గ్రామ సరిహద్దుల్లో ఏపీ%ూ%3 తొమ్మిది ఎఫ్ వి 6865) నెంబరు గల స్కూటీ వాహనంపై ముగ్గురు వ్యక్తులు అక్రమంగా తెలంగాణ నుంచి మద్యం తీసుకు వస్తుండగా, పెనుగంచిప్రోలు గ్రామం లోని చెరువు కట్ట వద్ద స్పెషల్ పార్టీ సుధాకర్ టీమ్ వీరిని పట్టుకొని పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## 10 వతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు వెంటనే రద్దు చేయాలి

**నరసరావుపేట పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కూరపాటి హనుమంతరావు**



నరసరావుపేట, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా సెకండ్ వేవ్ పట్ల అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ముందుగానే అప్రమత్తమై నివారణకు చర్యలు చేపడితే జగన్ రెడ్డి మాత్రం,ఏపీలో అసలు కరోనానే లేదన్నట్లు వ్యవహరిస్తూ పాలన గాలికొదిలి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.రాష్ట్రంలో రోజు రోజుకీ కరోనా విజృంభిస్తున్నా ప్రభుత్వం కరోనా నివారణపై తీసుకున్న చర్యలు శూన్యం.పాఠశాలలు,కళాశాలల్లో విద్యార్థులు,ఉపాధ్యాయులు వందల సంఖ్యలో కరోనా బారినపడుతున్నారు. ఒక్క రోజే ముగ్గురు ఉపాధ్యాయులు చనిపోయిన రాష్ట్ర ప్రభుత్వం పట్టి పెట్టినట్టు ఉండటం సిగ్గు చేటు.హాస్పిటల్స్ లో వ్యాక్షిన్ లేదు, రోగులకు సరిపడా మందులు,బెడ్లు లేవు. పరిస్థితులు ఈ విధంగా ఉంటే జగన్ రెడ్డి మాత్రం కరోనా నివారణ చర్యలు గాలికొదిలి విద్యార్థులు ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు లాక్ డౌన్ విధించి స్కూల్స్, కాలేజీలు మూసివేశారు, ఇప్పటికే పలు బోర్డ్ ఎగ్జామ్స్ ను కూడా రద్దు చేసాయి.కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ ఎగ్జామినేషన్స్ (సిస్సిఇ) బోర్డు కొద్ది రోజుల క్రితం దేశంలో కరోనా పరిస్థితుల నేపథ్యంలో 10వ,12వ తరగతి పరీక్షలను వాయిదా వేసింది.కానీ ఏపీలో మాత్రం 10 వతరగతి,ఇంటర్మీడియట్ పరిక్షలు రద్దు చేయకపోగా కనీసం ఆ విద్యార్థులకు సెలవులు కూడా ఇవ్వకుండా విద్యార్థుల ప్రాణాలు పణంగా పెట్టి జగన్ రెడ్డి చోద్యం చూస్తున్నారు.పరీక్షలు రద్దు చేయకుండా ఎవరి ప్రయోజనాల కోసం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.

## క్రీడాకారుడికీ తన వంతు సహాయం అందించిన బెల్లంకొండ ఎస్ఐ. రాజశేఖర్






బెల్లంకొండ:( ప్రజా పాలన) బెల్లంకొండ మండలం మాచాయపాలెం గ్రామానికి చెందిన రమాన బోయిన అజయ్ తండ్రి పూర్ణయ్య నీరు పేద కుటుంబానికి చెందిన వారు. రెక్కాడితే కాని డొక్కాడని ఆ కుటుంబానికి చెందిన యువకుడు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి నుండి నేషనల్ ఇంటర్నేషనల్ ,ప్రథమ స్థానంలో కబడ్డీ పోటీలలో పాల్గొని విజేతగా నిలిచాడు ఈనెల 25-4-2021తేదీన బంగ్లాదేశ్లో తనకు ఫైనల్ కబడ్డీకి ఉంది వెళ్లడానికి అవసరమయ్యే విమాన ఖర్చులకు డబ్బులు లేకపోవడంతో వివిధ గ్రామాల ప్రజలు తమ వంతు సహకారాలు అందించారని మండలంలోని పలువురు పెద్దలను ఆశ్రయించినప్పటికీ ఫలితం శూన్యం అవటంతో నిరుత్సాహాన్ని తను గురయ్యాడు.

నీకు నేనున్నా బెల్లంకొండ ఎస్ఐ. రాజశేఖర్

ఏమి చదువుకున్నాం ఎంత సంపాదించాం ఏ పదవిలో ఉన్నా అన్నది ముఖ్యం కాదు సమాజంలో పౌరుడుగా తమవంతు బాధ్యతగా సమాజం గౌరవించదగ్గ ఏపని చేశామన్నదే ముఖ్యమని, బెల్లంకొండ %ూ.×% నిరూపించారు గతంలో ఎంతో మంది ఎస్సైలు వచ్చివెళ్లారని ఇలాంటి కార్యక్రమాలు ఎవ్వరు చేపట్టలేదని మండల ప్రజలు తెలిపారు ఈ సందర్భంగా %ూ.×% మాట్లాడుతూ .ఎక్కడో పల్లెటూరు క్రీడాకారుడు . విదేశాల్లో మొదటిస్థానంలో ఆడబోతున్నడు.అంటే మన మండలానికే ఎంతో గొప్ప పేరు ప్రఖ్యాతలు లభిస్తాయని పేర్కొన్నారు .మేము ఎక్కడైనా కొద్దిరోజులు మాత్రమే విధులు నిర్వహిస్తామని .ఈ మండల ప్రజలు శాశ్వతంగా ఇక్కడే ఉంటారని .ఇలాంటి క్రీడాకారులకు .ఇలాంటి కార్యక్రమాలకు .ప్రోత్సహించటం .వలన మండలానికే ఒక గుర్తింపు లభిస్తుందని చెప్పారు. శాంతి భద్రతల విషయంలో కూడా పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తానని హామీ ఇచ్చారు .న్యాయానికి ప్రతిరూపమైన స్థానంలో ఉండి ఆ మాత్రం సహాయం చెయ్యటం నా బాధ్యత అని వివరించారు .ఈ ప్రోత్సాహంలో నా ఒక్కరే ప్రమేయం లేదని .మండలంలోని వివిధ నాయకుల ప్రోత్సాహం కూడా ఉందని తెలియజేశారు.తను బంగ్లాదేశ్లో విజయానికి నాంది పలికి రావాలని. అప్పుడే మా ప్రోత్సాహానికి..సంతృప్తి అన్నారు బెల్లంకొండ ఎస్ఐ గారికి మండల ప్రజలు అభినందించారు

# జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో కోవిడ్ సమీక్ష సమావేశం


గుంటూరు, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి:గుంటూరు జిల్లా కలెక్టరేట్ నందు కరోనా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇంఛార్జి మంత్రివర్యులు చెరుకువాడ శ్రీరంగనాథ రాజు, హోంమంత్రి వర్యులు మేకతోటి సుచరిత , జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ , జాయింట్ కలెక్టర్లు ప్రశాంతి , శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గున్నారు.కరోనా ను ఎదుర్కొనటంలో తమ వంతు పాత్ర పోషించవల్సిందిగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారితో సంప్రదింపులు.జిల్లా అధికార యంత్రాంగానికి తమ సూచనలు సలహాలు అందించిన నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి .

పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రులు, ఎమ్మెల్యే , అధికారులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ వైద్యశాలలకు అనుమతులు మంజూరు చేసినట్లయితే వీలైనంత ఎక్కువ మందికి సేవలు అందించగల మని తెలిపారు.ప్రభుత్వ వైద్యశాలలో బెడ్ ల సామర్థ్యం పెంచటం వలన మరియు ప్రణాళిక బద్ధత తో ప్రభుత్వ అధికారులు నిరంతర పర్యవేక్షణ వుంచినట్లైతే చాలా మేరకు రోగులకు సేవలందించవచ్చునని,ప్రభుత్వం అన్ని ప్రైవేట్ వైద్యశాలలకు ఆక్సిజన్ సరఫరా చేసేలా ఏర్పాట్లు చేస్తే వారు నాణ్యమైన సేవలు అందించగలరని, టెస్టింగ్,ట్రేసింగ్,వాక్సినేషన్ వంటి కార్యక్రమాలు నిరంతరం జరుగుతూ ఉండాల తెలిపారు.రెమెడిసివిర్ ఇంజెక్షన్లు ఉత్పాదకత సామర్థ్యం కూడా పెంచుతున్నారు.ఇప్పుడు రోజుకు 4,500 మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. మరికొద్ది రోజుల్లో రోజుకు 20,000 ఇంజెక్షన్లు సరఫరా చేసే దిశగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ వైద్యశాలల్లో అధిక ఫీజులు వసూలు చేయకుండా నియంత్రణ చేయాలి.అందుకు %×హీూ% వారు కూడా సహకరించాలని కోరేరు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల తో సమీక్ష సమావేశం

పెనుగంచిప్రోలు ఏప్రిల్ 20(ప్రజా పాలన)పెనుగంచి ప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు విజయవాడ డివిజన్ పంచాయతీ అధికారి శ్రీ పి. చం ద్రశేఖర్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ కా ర్యక్రమంలో "స్వామిత్వ సర్వే" మూడు శాతం ఎం త పనులు, కువైట్ వ్యాక్సిన్ పై ఏం జరిగిందని ఎంపీడీ వో రాజు,. పద్మావతి పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు అమలు,కరోనా కట్టడి రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం:ఎమ్మెల్యే కిలారి.

పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి:ప్రజా సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే మన రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందని మరోప్రక్క కరోనా కట్టడి చేయడం లో కూడా ముందుందని స్థానిక శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య అన్నారు. మంగళవారం సాయంత్రం పొన్నూరు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలను ఎక్కడా దాట వేయకుండా క్యాలెండర్ ప్రకారం అమలు చేయడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఘనతను చాటుతోందన్నారు. విద్య,వ్యవసాయం,ఆరోగ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటికి పెద్ద పీట వేశారన్నారు. సున్నా వడ్డీ రుణాలు విషయంలో సబ్సిడీ మొత్తాలు లబ్ధిదారులు అందరికీ ఒకేరోజు ఒకేరోజు అందడం విశేషమన్నారు. అలాగే పాడిపరిశ్రమ అభివృద్ధికి మరిన్ని బాటలు వేశారన్నారు. అమూల్ ప్రవేశం ద్వారా పాల ఉత్పత్తి దారులు మునుపు ఎన్నడూ ఎరుగని విధంగా లాభాలు అందుకుంటారన్నారు. కరోనా కట్టడి విషయంలో చాంబర్ ఆఫ్ కామర్స్ వారు ముందుకు వచ్చి దుకాణాలు మూసివేస్తున్నారని అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్ బెయిల్ రద్దు చేసే పరిస్థితి ఉందా..?

విజయవాడ, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి:జగన్ ఏపీ సీఎం. అంతకంటే కూడా ఏపీలో ఒక బలమైన ప్రాంతీయ పార్టీకి అధినేత. ఆయన ముఖ్యమంత్రి కాక ముందే నానా కష్టాలు పడి రాటుదేలిన నేత. ఆయనకు కేసులు, అరెస్టులు, జైళ్ళు అంటే భయం అని ఎవరైనా అనుకుంటే పొరపాటే. జగన్ దూకుడుగా రాజకీయాలు చేస్తాడు. అటువంటి జగన్ ని జైలు పేరు మీదో బెయిల్ రద్దు అంటూనే బెదిరిస్తే అసలు లొంగుతారా. ఇది జన సామాన్యంలో ఉన్న చర్చనే. దాన్నే మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కూడా ప్రస్తావిస్తున్నారు. జగన్ బెయిల్ రద్దు చేసి అరెస్ట్ చేసి జైలులో పెట్టాలని కేంద్ర పెద్దలు ఆలోచన కనుక చేస్తే అది దుస్సాహమే అవుతుందని ఉండవల్లి అంటున్నారు. వారు అలాంటి పనికి ఒడిగడతారు అని తాను అనుకోవడంలేదని కూడా ఉండవల్లి చెబుతున్నారు. జగన్ విషయంలో ఏపీ బీజేపీ నేతలు చేస్తున్న ప్రకటనలు పెద్ద సీరియస్ గా తీసుకోవాల్సింది లేదన్నదే ఉండవల్లి అభిప్రాయంగా ఉంది. ఒకవేళ కేంద్ర పెద్దలు కూడా అలాగే ఆలోచన చేస్తే మాత్రం అది జగన్ కే మేలు అంటున్నారు ఉండవల్లి. జగన్ కి జైలు కొత్త కాదు అని ఉండవల్లి చెబుతూ అక్కడ నుంచే పాలించగల సమర్థుడు జగన్ అని అంటున్నారు. జగన్ విషయంలో బీజేపీ నేతలకు ఏ రకమైన అప్షన్లు లేకపోతేనే అరెస్ట్ దాకా వస్తారేమో అన్న అనుమానాన్ని ఆయన వ్యక్తం చేస్తున్నారు. ఇక జగన్ ఏపీ ప్రయోజనాల గురించి గొంతు ఎత్తాల్సిన సమయం ఇదేనని కూడా ఉండవల్లి సూచిస్తున్నారు. జగన్ సైతం దేనికీ భయపడే రకం కాదని ఆయన విశ్లేషిస్తున్నారు. జగన్ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ సహా ఏపీకి సంబంధించి ప్రతీ దాని మీద నిలదీసి కేంద్రంతో తేల్చుకోవాలని కూడా ఉండవల్లి సూచిస్తున్నారు. బీజేపీ పెద్దలను ఢీ కొడితేనే ఎవరికైనా మనుగడ అని కూడా ఉండవల్లి లాంటి మాట. బీజేపీ పెద్దల వ్యవహారం పరిగెడితేనే వెంటబెట్టేలా ఉంటుందని కూడా చెబుతున్నారు. మరి ఉండవల్లి సలహాలు బాగానే ఉన్నాయి కానీ జగన్ కి కూడా ఇలాంటి విషయాల్లో తనదైన ఆలోచన, విశ్లేషణ ఉంటాయని కూడా వైసీపీ నేతలు అంటున్న మాట. జగన్ ఎందుకు సైలెంట్ గా ఉన్నారు అన్నది కూడా ఇక్కడ ఆలోచన చేయాలి. జైలుకు వెళ్ళి మళ్ళీ కటకటాల నడుమ గడపడం జగన్ కి అభ్యంతరం కాకపోవచ్చు.



అదే సమయంలో మిగిలిన విషయాలను కూడా ఆయన పరిగణంలోకి తీసుకునే సహనంగా ఉంటున్నారు అన్నది వైసీపీ నేతల మాట. తాను ఆవేశపడితే రాష్ట్ర మరింతగా నష్టపోకూడదన్నదే జగన్ ఆలోచన అని వారు చెబుతున్నారు. మొత్తానికి జగన్ విషయంలో బీజేపీ అడుగు ముందుకు వేస్తుందా జగనే ఢీ కొడతారా అనంది ఫ్యూచర్ పాలిటిక్స్ లో చూడాల్సిందే.

# కమలానికి సోము కష్టాలు



రాజమండ్రి, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి:ఏపీలో రాజకీయ ప్రయోగాలు ఇంకా చేసేందుకే బీజేపీ రెడీ అయినట్లుగా కనిపిస్తోంది. రోగం ఎక్కడ ఉందో తెలుసు. మందు మాత్రం అక్కడ వేయకుండా బీజేపీ పడుతున్న పాట్లు ప్రత్యర్థులకు నవ్వు పుట్టిస్తున్నాయి. కానీ ఆ పార్టీ పెద్దలు మాత్రం తమ పార్టీ తమ ప్రయోగాలు అన్న తీరునే ముందుకు సాగిపోతున్నారు. ఏపీలో కాపులు ఎక్కువగా ఉన్నారని కన్నా లక్ష్మీనారాయణని తెచ్చి అర్జంట్ గా ప్రెసిడెంట్ చేశారు. అటు కాంగ్రెస్ కాపులు ఇటు టీడీపీ కాపులు అందరూ ఎగబడతారు అని భావించారు. కానీ అంచనాలు తల్లకిందులు అయ్యాయి. ఇక బీజేపీని అట్టిపెట్టుకుని సుదీర్ఘకాలంగా ఉన్న కార్యకర్త, ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న సోము వీర్రాజు నెత్తిన కమల కిరీటం పెట్టారు. అయితే సోము వీర్రాజు ఏలుబడిలో గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ ప్రతిష్ట ఇంకా దారుణంగా పతనం అవుతోందిట. ఈ మేరకు వచ్చిన సర్వే నివేదికలు చూసి బెంబేలెత్తుతున్న కేంద్ర నాయకత్వం తొందరలోనే సోము వీర్రాజుని మాజీని చేసి కొత్త వారిని పీఠమెక్కించాలని చూస్తోందని టాక్. సోము వీర్రాజుకు మెగా హీరోలతో ఉన్న పరిచయాలు, కాపు కార్డు కలసివస్తాయని భావిస్తే అది కూడా బెడిసికొట్టిందని కాషాయం పెద్దలు ఒక అంచనాకు వచ్చేశారుట. ఇక బీజేపీకి రాయలసీమ మీద ఇపుడు హఠాత్తుగా మోజు పెరిగింది. ఇంతకాలం కోస్తా బెల్ట్ ని పట్టుకుని ఓట్ల కోసం చేసిన ఫీట్లు అచ్చిరాలేదని అనుకున్నారో ఏమో కానీ బలమైన నేతకు అధ్యక్ష పదవి అప్పగించాని భావిస్తున్నారుట. ఇక ఏపీలో జగన్ అపరిమిత శక్తిమంతుడిగా మారిపోతున్న నేపథ్యంలో ఆయన్ని ఢీ కొట్టాలంటే సొంత సామాజికవర్గం నుంచే ప్రెసిడెంట్ ని చేయాలని ఆలోచిస్తున్నారుట. ఇక జగన్ సొంత జిల్లా అయితే మరీ మేలు అనుకుని మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డికి పగ్గాలు అప్పగించడానికి రెడీ అవుతున్నారని అంటున్నారు. ఆదినారాయణరెడ్డి తన సొంత ఇలాకాలో పొలిటికల్ గా కొంత పట్టు నిలుపుకున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ఫలితాలను కూడా చూపించారు. బీజేపీ దాదాపు మూడేళ్ళుగా ఎన్నో ప్రయోగాలు చేస్తోంది. కానీ కలసిరావడంలేదు. దానికి కారణం ఏపీ బీజేపీ నేతలు అనుకుంటోంది. కానీ ఏపీ జనాలు బీజేపీ మీద నమ్మకం పెంచుకోవాలంటే తాను కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా ఏం చేయాలో బీజేపీ మరచిపోయిందని అంటున్నారు. ఇక ఆదినారాయణరెడ్డికి పట్టం కడితే ఆయన జగన్ కి బద్ధ శత్రువు కాబట్టి ఏమైనా ప్రయోజనం ఉంటుందని ఆశిస్తున్నారు. అదే సమయంలో ఆదినారాయణరెడ్డి చంద్రబాబు మంత్రివర్గంలో పనిచేశారు. ఆ విధంగా బాబుతో చెలిమికి బీజేపీ ట్రై చేస్తుందా అన్న చర్చ కూడా వస్తోంది. మొత్తానికి చూస్తే సోము వీర్రాజుకు పదవీగండం పొంచి ఉంది అన్న మాట గట్టిగానే ఉంది మరి.

# పవన్‌కు భారీ గిఫ్ట్....



తిరుపతి, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి:బీజేపీ ఏపీకి ప్రత్యేక హోదాని మడతేసి ప్రత్యేక ప్యాకేజి అని చెప్పిన నాడు జనసేనాని పవన్ కళ్యాణ్ అన్న మాట పాచిపోయిన లడ్డూలు ఏపీకి ఇస్తారా అని. ఆ తరువాత అదే పవన్ బీజేపీ పంచన చేరారు. ఇక ఇపుడు పవన్ అలకలను మెల్లగా తీరుస్తూ బీజేపీ మచ్చిక చేసుకుంటోంది. తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికలకు ముందు పవన్ కళ్యాణ్ ను కాబోయే సీఎం గా ఏకంగా సోము వీర్రాజు ప్రకటించి సంచలనం రేపారు. పవన్ కళ్యాణ్ ను చాలా జాగ్రత్తగా గౌరవంగా చూసుకోమని బీజేపీ పెద్దలు తమకు చెప్పారని కూడా సోము చెప్పుకున్నారు. మొత్తానికి పవన్ అలక కొంత తీరి తిరుపతి ఎన్నికల ప్రచారానికి వచ్చి వెళ్లారు. బీజేపీకి తిరుపతి ఉప ఎన్నికల్లో గెలిచిపోదామని పెద్ద ఆశలు ఏవీ లేవు. కనీసం రెండున్నర లక్షల ఓట్లు అయినా పడితే అవే పది లక్షల ఓట్లు అనుకుంటోంది. ఎందుకంటే అన్ని ఓట్లు కనుక వస్తే వచ్చే ఎన్నికల నాటికి పునాది వేసుకోవచ్చు అన్నది బీజేపీ వ్యూహంగా ఉంది. ఇక ఈ ఓట్లను చూపించి ఏపీలో టీడీపీ పని అయిపోయింది అని అర్జంటుగా దండోరా వేస్తారు. వైసీపీ మీద వ్యతిరేకత దారుణంగా వచ్చేసిందని కూడా టముకు వేస్తారు. ఆ విధంగా పవన్ కళ్యాణ్ ని ముందు పెట్టుకుని ఏపీ రాజకీయాల్లో చక్రం తిప్పాలని బీజేపీ కోరిక. మరి పవన్ కళ్యాణ్ ప్రచారం చేశారు, జనాలు కూడా ఆ సభకు కుమ్మేశారు. దీని ఫలితం ఏమైనా ఉంటుందా అన్నదే ఇపుడు చర్చ. ఇక బీజేపీ కోరుకుంటున్నట్లుగా రెండు లక్షలకు పైగా ఓట్లు వచ్చి కమలం బుట్టలో చేరితే ఇక కాషాయ దళాన్ని ఏపీలో పట్టలేమని అంటున్నారు. కమలం పార్టీ కూడా పవన్ కళ్యాణ్ ని అసలు విడిచి పెట్టే ప్రసక్తే ఉండదని కూడా చెబుతున్నారు. ఇంత చేసిన పవన్ కి పెద్ద బహుమతే ఇస్తారని చెబుతున్నారు. పవన్ కి రాజ్యసభ సీటు ఇచ్చి అధికారిక హోదాను ఖరారు చేస్తారు అంటున్నారు. కేరళలో బీజేపీకి మద్దతుగా నిలిచిన సురేష్ గోపి అనే హీరోకి పెద్దల సభలో చోటిచ్చారు. ఆయన కంటే పవన్ కళ్యాణ్ ఏమి తక్కువ. అందుకే దక్షిణాదిన సినిమా నటుల గ్లామర్ తో పాతుకుపోవాలనుకుంటున్న బీజేపీ పవన్ని ఎంపీని చేస్తుంది అంటున్నారు. ఇక పవన్ కళ్యాణ్ తో సాన్నిహిత్యం మరింత కుదిరితే ఏపీ కోటాలో ఆయనని కేంద్ర మంత్రిని కూడా చేస్తారు అంటున్నారు. ఏపీలో బలమైన వైసీపీని ఎదుర్కోవాలంటే పవన్ కళ్యాణ్ కి కూడా అధికార పదవి ఉండాలని కూడా బీజేపీ పెద్దలు ఆలోచిస్తున్నారుట. అయితే ఇక్కడ మాత్రం షరతులు వర్తిస్తాయి అంటున్నారు. పవన్ కళ్యాణ్ తన జనసేన పార్టీని బీజేపీలో విలీనం చేస్తేనే ఆయనకు కేంద్ర మంత్రి పదవి ఇస్తారని చెబుతున్నారు. ఏపీలో జనసేన ఎంత గింజుకున్నా అయిదారు శాతం ఓట్లే వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పవన్ కి కూడా ఈ ఒప్పందం నచ్చే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని అంటున్నారు. మొత్తానికి పవన్ కి బీజేపీ భారీ గిఫ్ట్ నే రెడీ చేసి పెట్టిందని అంటున్నారు. ఇవన్నీ జరగాలంటే తిరుపతిలో బీజేపీకి లక్షల్లో ఓట్ల పంట పండాలిట. మరి అది జరిగితేనే ఇది కూడా జరుగుతుంది అంటున్నారు. మొత్తానికి ఈసారి పవన్ కోసం కమ్మని తిరుపతి లడ్డూలే సిద్ధంగా ఉన్నాయన్నమాట.

## ఈ నెల 22 నుండి నరసరావుపేట లాక్ డౌన్

### ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి







నరసరావుపేట, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి:ఈ నెల 22 నుండి నరసరావుపేటలో లాక్ డౌన్లోడ్ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కరోనా సెకండ్ వేవ్ ఉదృతంగా ఉన్న నేపథ్యంలో గురువారం నుండి మధ్యాహ్నం మూడు గంటల నుండి తెల్లవారు 8 గంటల వరకు లాక్ డౌన్ కొనసాగిస్తున్నట్లు నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం కరోనా సెకండ్ వేవ్ ఉదృతంగా ఉన్న నేపథ్యంలో మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలోఅధికారుల తో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ మాస్కులు ధరించాలని ఎవరైనా మాస్కులు లేకుండా రోడ్డుపైకి వస్తే 100 రూపాయలు జరిమానా పోలీసులు విధిస్తారని తెలిపారు. కరోనా కట్టడికి అందరూ సహకరించాలని కోరారు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వ్యాపార సంస్థలు వ్యాపారాలు చేసుకోవచ్చని మూడు గంటల తర్వాత వ్యాపార సంస్థల మూసివేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ కృష్ణ దేవరాయలు, సబ్ కలెక్టర్, డిఎస్పి, మునిసిపల్ కమిషనర్, పట్టణ సిఐ లు, రూరల్ సీఐ , అధికారులు పాల్గొన్నారు

# రాజభవన్ కు జగన్ కు మధ్య గ్యాప్..?



విజయవాడ, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి:ఏపీలో రాజకీయ ఆపరేషన్ చేపట్టడానికి బీజేపీ రెడీ అవుతున్నట్లుగా ఉంది. ఏపీలో జగన్ సర్కార్ అధికారంలోకి వచ్చి రెండేళ్ళు దగ్గర పడుతోంది. కేంద్రంలో మోడీ కూడా రెండవసారి అధికారంలోకి వచ్చి రెండేళ్ళు అవుతోంది. బీజేపీ వైసీపీల మధ్య పొలిటికల్ హనీమూన్ దాదాపుగా ముగిసింది అని కూడా అంటున్నారు. ఎవరు ఎవరికి ఎంతవరకూ ఉపయోగపడతారు, ఎంతవరకూ ప్రతికూలమవుతారు అన్న దాని మీద కూడా పూర్తిగా స్పష్టత వచ్చింది. దాంతో ఏపీ విషయంలో బీజేపీ తనదైన ఆలోచన చేయనుంది అంటున్నారు. ఏపీకి కేంద్రం ఏం చేసింది అని చాలా మంది ప్రశ్నిస్తారు కానీ రాజకీయంగా జగన్ పాలన సాఫీగా సాగడానికి తెర వెనక నుంచి మద్దతు బాగానే ఇచ్చింది. జగన్ తో ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ఉండడం వల్లనే బీజేపీ ఈ రకంగా వ్యవహరించింది అని చెప్పాలి. ముఖ్యంగా రాజ్యాంగ సంస్థలతో జగన్ కి పెద్దగా పేచీలు రాలేదు. ఒక వేళ ఎక్కడైనా వచ్చినా స్మూత్ గా డీల్ చేసుకునేలా కేంద్రంలోని బీజేపీ పెద్దలు ఆసరా ఇచ్చారు. ఇకపైన కారాలూ మిరియాలే తప్ప సహకారాలు అన్నవి అసలు ఉండవని అంటున్నారు. ఇక ఏపీ విషయానికి వస్తే గవర్నర్ జగన్ సర్కార్ కి పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారు. జగన్ సర్కార్ ఏ బిల్లు పంపినా కూడా ఆయన ఆమోద ముద్ర వేస్తున్నారు. ప్రభుత్వానికి ఆయన తన వంతుగా అండగా ఉంటున్నారు. గత ఏడాది మూడు రాజధానుల బిల్లుని పంపితే గవర్నర్ దాని మీద కూడా ఆమోదముద్ర వేశారు. అలాగే బీజేపీ సహా విపక్షాలు వ్యతిరేకించే అనేక బిల్లులకు గవర్నర్ సంతకం పెట్టి వైసీపీకి ఏ చిక్కులూ లేకుండా చేశారు. ఇపుడు అలాంటి గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ని తప్పిస్తారు అన్న ప్రచారం అయితే గట్టిగా సాగుతోంది. తెలంగాణాలో బీజేపీలో క్రియాశీలంగా ఉన్న తమిళ్ సై ని గవర్నర్ గా కేంద్రం నియమించింది. ఆమె చురుకైన పోకడలతో కేసీయార్ సర్కార్ అక్కడ ఇబ్బందులు పడుతున్న సంగతి విదితమే. గవర్నర్ ప్రతీ విషయం మీద ఆరా తీయడం సొంతంగా నివేదికలు తెప్పించుకోవడం వంటివి చేస్తూ కేసీయార్ సర్కార్ కి చెక్ పాయింట్ గా వ్యవహరిస్తున్నారు. సరిగ్గా అలాంటి గవర్నర్ నే ఏపీకి కూడా తేవాలని కేంద్ర పెద్దలు ఆలోచి స్తున్నారు అంటున్నారు. ప్రస్తుత గవర్నర్ వయోభారంతో ఉండడం వల్ల కూడా చురుకుగా వ్యవహరించలేకపోతున్నారు అన్న భావన ఉందిట. దాంతో కరడుకట్టిన బీజేపీ నేతను ఏపీ రాజ్ భవన్ లో పెట్టడం ద్వారా జగన్ దూకుడు కి చెక్ చెప్పాలని కేంద్ర బీజేపీ పెద్దలు సమాలోచనలు చేస్తున్నట్లుగా భోగట్టా. అదే జరిగితే జగన్ కి కొత్త చిక్కులు మొదలైనట్లే.

# రొయ్యల కోసం క్వారంటైన్

విశాఖపట్టణం, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా రోగుల కోసం క్వారంటైన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం వినే ఉంటారు. అందులో ఎలాంటి వింత లేదు. కానీ, రొయ్యల కోసం క్వారంటైన్ కేంద్రం.. గురించి విన్నారా. లేదు కదూ. రొయ్యలకు క్వారంటైన్ కేంద్రం ఏంటి? అని విస్తుపోతున్నారు కదూ. అవును, ఏపీలో రొయ్యల కోసం క్వారంటైన్ కేంద్రం ఏర్పాటు కాబోతుంది.జిల్లా నక్కపల్లి మండలం బంగారమ్మపేట దగ్గర ఆక్వాటిక్ క్వారంటైన్ ఫెసిలిటీ సెంటర్ కోసం రంగం సిద్ధమైంది. 2023 నాటికి ఈ కేంద్రం సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేలా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. రొయ్యల సాగు చేపట్టాలంటే నాణ్యమైన సీడ్ (రొయ్య పిల్ల) చాలా ముఖ్యం. నాణ్యమైన సీడ్ కావాలంటే జన్యువరమైన సమస్యలు, రోగాల్లేని బ్రూడర్స్ (తల్లి రొయ్యలు) అవసరం. ఆర్గనైజేషన్ ఫర్ ఇంటర్నేషనల్ ఎపిడ్యూజిస్ (ఓఐఈ) గుర్తించిన 8 రకాల వ్యాధులు బ్రూడర్స్ ద్వారా వాటి సంతతికి సంక్రమించవని నిర్ధారించేందుకు నిర్వహించే పరీక్షల్లో నెగిటివ్ అని వస్తేనే బ్రూడర్స్‌ను సీడ్ ఉత్పత్తికి అనుమతిస్తారు.యానిమల్ ఇంపోర్ట్ యాక్ట్-1898 ప్రకారం విదేశాల నుంచి ఏ రకం లైవ్ స్టాక్ (జీవాల)ను దిగుమతి చేసుకున్నా.. వాటి ద్వారా వాటి సంతతికి, మానవాళి సహా ఇతర జీవ రాశులకు ఎలాంటి రోగాలు సోకవని నిర్ధారించుకునేందుకు వాటిని క్వారంటైన్ చేయాల్సిందే. అదే విధంగా విదేశాల నుంచి దిగుమతి చేసుకునే తల్లి రొయ్యలను కూడా క్వారంటైన్‌లో ఉంచి పరీక్షిస్తారు. ఇలా పరీక్షించేందుకు ఇప్పటివరకు దేశవ్యాప్తంగా చెన్నైలో మాత్రమే ఆక్వా క్వారంటైన్ ఫెసిలిటీ సెంటర్ ఉంది.దీన్ని మెరైన్ ప్రోడక్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంపెడా), రాజీవ్‌గాంధీ సెంటర్ ఫర్ ఆక్వా కల్చరిక్స్ (ఆర్జీసీఏ) నిర్వహిస్తున్నాయి. ఏపీతో సహా దేశంలోని ఆక్వా హేచరీలన్నీ ఈ కేంద్రానికి క్యూ కట్టాల్సిందే. ఇక్కడ 400 తల్లి రొయ్యలను ఒక క్యారంటైన్ క్యూబికల్‌లో ఉంచి ఐదారురోజుల పాటు వివిధ రకాల పరీక్షలు నిర్వహిస్తారు. ఒక క్వారంటైన్ క్యూబికల్‌కి డిమాండ్‌ను బట్టి రూ.95 వేల నుంచి రూ.1.25 లక్షల వరకు వసూలు చేస్తారు.రొయ్య పిల్లల్ని ఉత్పత్తి చేసే హేచరీలు దేశవ్యాప్తంగా మొత్తం 560 ఉంటే.. వాటిలో 389 హేచరీలు ఒక్క ఏపీలోనే ఉన్నాయి. ఇక్కడ ఏటా 65 వేల మిలియన్ల సీడ్ ఉత్పత్తి అవుతోంది. ఇందుకోసం ఏటా సింగపూర్, హవాయ్, ఫ్లోరిడా తదితర ప్రాంతాల నుంచి 1.50 లక్షల బ్రూడర్స్‌ను హేచరీలు దిగుమతి చేసుకుంటాయి. వీటిని క్వారంటైన్ చేసేందుకు ఏటా రూ.కోట్లలో ఖర్చు చేస్తుంటారు. దేశం మొత్తమ్మీద ఒకే ఒక్క క్వారంటైన్ కేంద్రం ఉండటంతో సకాలంలో క్వారంటైన్ పూర్తి కాక, సీజన్‌కు నాణ్యమైన సీడ్ ఉత్పత్తి చేయలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు అదును దాటిపోతుందన్న ఆందోళనతో నాసిరకం సీడ్‌పై ఆధారపడి ఆక్వా రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారు. ఈ పరిస్థితికి చెక్ పెట్టేందుకు విశాఖ జిల్లా నక్కపల్లి మండలం బంగారమ్మపేట దగ్గర ఆక్వాటిక్ క్వారంటైన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసం 30 ఎకరాలను సేకరించారు. దీని నిర్మాణానికి రూ.36.55 కోట్లను కేటాయించి ఇటీవలే టెండర్లు ఖరారు చేశారు. దీనిని 2023 నాటికి అందు బాటులోకి తీసుకురానున్నారు. నాణ్యమైన సీడ్ ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. దేశంలో ఇది రెండో క్వారంటైన్ కేంద్రం. ఏడాదికి 1,23,750 బ్రూడర్స్‌ను పరీక్షించే సామర్థ్యం ఈ కేంద్రానికి ఉంటుంది. ఒకేసారి 625 తల్లి రొయ్యలను పరీక్షించవ చ్చు. వీటి ద్వారా 10 బిలియన్ల సీడ్‌ను ఉత్పత్తి చేయొచ్చు. ఆక్వా సాగు విస్తరణకు ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుంది.

## మాస్కే రక్షణ కవచం


**రాజుపాలెం లో కిరాణా దుకాణాలు,కూరగాయల దుకాణాలు ఇతర షాపులు కోవిడ్ నిబంధనలు పాటించాలి...**

రాజుపాలెం, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి:రాజుపాలెం రెండో విడతలో కరోనా వైరస్ ఉద్ధృతి వేగంగా విస్తరిస్తోందిఅని,కోవిడ్ ప్రమాదకరంగా మారుతున్నందున మండలం లో ప్రతి ఒక్కరూ కరోనా నియంత్రణ జాగ్రత్తలు పాటించాల్సిందే అన్నారు. దుకాణాలు, పార్లర్లు, పాల డైరీ నిర్వహణ కేంద్రాలు,కూరగాయల మార్కెట్లో నిర్వాహకులు అందరూ నిబంధనలు పాటించాలని, మాస్కులు ధరించడం, సానిటైజర్లు , గ్లౌజులు వాడటం , భౌతిక దూరం పాటించే విధంగా గుర్తులు ఏర్పాటు చేసుకోవటం వంటి కనీస జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నో మాస్క్,నో ఎంట్రీ బోర్డ్ లు ఏర్పాటుచేయాలని కోరడమైనది. మండలంలో కేసులు వేగంగా విస్తరిస్తున్నాయన్నారు. మండల పరిధిలో అత్యధిక కేసుల తో పాటు మరణాల నమోదు కూడా ఉంది. ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకునే వారు కొద్ది మంది మాత్రమే ఉన్నారు. శ్రీరామనవమి లాంటి పండుగ సమయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడంతో పాటు కరోనా వ్యాప్తిని గుర్తుంచుకొని తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు . ప్రాణం కంటే ముఖ్యమైనది ఏదీ లేదన్నారు. శుభ కార్యాలు కొంతకాలం వాయిదా వేసుకోవటం మంచిదన్నారు. మాస్క్ లు ధరించకుండా బయటకు వస్తే 100 రూపాయలు జరిమానా విధిస్తామని%ఽ%జాగ్రత్తలు పాటించని షాపుల నిర్వాహకులపై కోవిడ్ నిబంధనల ప్రకారం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియచేయమైనది.

# జగన్ మరో ఆపరేషన్

విజయవాడ, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి:ఏపీలో టీడీపీ సైకిల్ కి పెద్ద రిపేర్లే అవసరం పడుతున్నాయి. దాని కోసం సైకిల్ యజమాని చంద్రబాబు పడరాని పాట్లు పడుతున్నారు. అయినా ఆ సైకిల్ ఇవాళా నిన్నా తెచ్చుకున్నది కాదుగా. అది వచ్చి నాలుగు దశాబ్దాలు అయిపోయింది. బాగా వాడకం చూసేసి ఇపుడు మూలకు చేరిపోతోంది. చంద్రబాబు అధికారంలో ఉన్నపుడు అసలు పట్టించుకోని ఫలితమే ఇపుడు సైకిల్ కి పెద్ద రిపేర్లు చేయాల్సి వస్తోంది అంటున్నారు. మళ్ళీ ఏపీలో సైకిల్ దూసుకుపోతుందా, గిర్రున తిరిగే ఫ్యాన్ చక్రాలకు పోటీగా దూకుడు చేసి అసెంబ్లీ గేట్లు దాటుకుని లోనికి వెళ్తుందా అన్నది పెద్ద చర్చగానే ఉంది.అయితే సైకిల్ కి ఇప్పటి నుంచి మరమ్మతులు చేస్తే 2024 నాటికి రెడీ అవుతుంది. మరి చంద్రబాబు రిపేర్లు చేస్తూ ఉంటే జగన్ చూస్తూ ఊరుకుంటారా. అందుకే ఈసారి నో చాన్స్ అంటున్నారుట. సైకిల్ కి ఏ కీలుకు ఆ కీలు విరిచేసి షెడ్డులో తోసేయడానికి భారీ యాక్షన్ ప్లానే జగన్ రెడీ చేసి పెట్టుకున్నారుట. ఏపీలో అన్ని ఎన్నికల్లో ఢంకా భజాయించి ఇప్పటికే వైసీపీ తానేంటో రుజువు చేసుకుంది. తిరుపతి ఉప ఎన్నికలో కూడా విజయం ఖాయం. మెజారిటీ మీద ఇపుడు అందరి చూపూ ఉంది. మంచి మెజారిటీ వస్తుందని వైసీపీ నేతలు గట్టి విశ్వాసంతో ఉన్నారు. దానితో పాటు టీడీపీ ఓట్లు దారుణంగా తగ్గుతాయని కూడా లెక్కలు చెబుతున్నారు. మరి తిరుపతి ఫలితంతోనే టీడీపీ జాతకాన్ని కూడా తిరగరాయాలని జగన్ ఆలోచిస్తున్నారని టాక్.ఫిరాయింపులు చేసిన వారు ఎమ్మెల్యే సీటుకు రాజీనామా చేయాలని కొత్తగా సీఎం అయినపుడు నిండు సభలో జగన్ చెప్పారు. కానీ ఈసారి అలాంటి మడీ మర్యాద కబుర్లు అసలు చెప్పరు అంటున్నారు. చంద్రబాబు లాంటి వారికి వారి మార్క్ రాజకీయంతోనే దెబ్బేస్తేనే సబబుగా ఉంటుందని జగన్ భావిస్తున్నారుట. అందువల్ల కచ్చితంగా టీడీపీ నుంచి భారీ ఎత్తున ఎమ్మెల్యేలను గోడ దాటించేందుకు జగన్ మాస్టర్ ప్లాన్ వేస్తున్నట్లుగా ప్రచారం అవుతోంది. అదే జరిగితే అర్జంటుగా చంద్రబాబు ప్రతిపక్ష నేత ఉద్యోగం ఊడడం ఖాయం. ఇక ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా రమ్మంటే చాలా మంది తమ్ముళ్ళు దూకేందుకు రెడీగా ఉన్నారని టాక్. ఈ భారీ ఆపరేషన్ కి తిరుపతి ఫలితాల తరువాత ముహూర్తం ఖరారు చేశారని అంటున్నారు.ఇక ఈసారి జగన్ చేయబోయే ఆపరేషన్ తో టీడీపీ పెద్దలకు దిమ్మతిరిగి బొమ్మ కనబడుతుంది అంటున్నారు. కనీసంగా అర డజన్ ఎమ్మెల్యేలతో పాటు ఏపీలోని వివిధ జిల్లాలలోని గట్టి నాయకులు అయిన మాజీ మంత్రులు పలువురు వైసీపీలో చేరేందుకు టచ్ లో ఉన్నట్లుగా ప్రచారం అయితే సాగుతోంది. చీటికీ మాటికీ తనను తిట్టడమే పనిగా పెట్టుకున్న చంద్రబాబుకు తానేంటో చూపించడానికే జగన్ సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. ఈ మధ్యన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి కూడా జగన్ మంచితనం వల్లనే బాబు ఆటలు సాగుతున్నాయని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. బాబు వంటి వారి విషయంలో మంచితనం అసలు కూడదు అన్నదే వైసీపీ పెద్దల వాదన. దానికి జగన్ కూడా ఇపుడు మద్దతు ఇస్తున్నారట. మొత్తానికి తిరుపతి ఉప ఎన్నిక ఫలితాల తరువాత ఏపీలో రాజకీయ ప్రకంపనలే అంటున్నారు. దాంతో బాబు వట్టి ఎమ్మెల్యేగానే మిగిలిపోవడం ఖాయమని చెబుతున్నారు.

# సెకండ్ వేవ్ లో దోపిడీ



విజయవాడ, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి:సెకండ్ వేవ్ లో కరోనా కరాళ నృత్యం మొదలు పెట్టింది. అంతకుమించి ప్రయివేట్ ఆసుపత్రుల దందా తారాస్థాయికి చేరింది. అడ్డు అదుపు లేని రీతిలో ప్రైవేట్ ఆసుపత్రులు సాగిస్తున్న వ్యాపారంపై అటు కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చేయలేని పరిస్థితి ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. కరోనా సోకి రోగి ప్రాణాలు పోయినా పోకపోయినా ఆసుపత్రుల బిల్లులు చూస్తే గుండెలు ఆగే పరిస్థితి తెలుగు రాష్ట్రాల్లో కనిపిస్తుంది. ఈ వ్యవహారాలు కళ్ళకు కట్టినట్లు అందరికి తెలిసినా సర్కార్ మాటల్లో చెబుతున్న హెచ్చరికలు చేతల్లో మాత్రం లేకపోవడం తీవ్ర విమర్శలకు తెరతీస్తోంది.ప్రస్తుతం కరోనా వైద్యంలో కీలక సమయంలో రెమ్ డెసివర్ సంజీవనిగా పనిచేస్తుంది. దాంతో ఈ మందు పై కేంద్రం ఎన్ని నియంత్రణలు చేస్తున్నా బ్లాక్ మార్కెట్ లోనే తప్ప సాధారణంగా లభ్యం కావడం లేదు. డిమాండ్ కి తగ్గ ఉత్పత్తి లేకపోవడంతో ఏడు కంపెనీలకు అనుమతులను కేంద్రం ఇచ్చినా ఫలితం కనిపించడం లేదు. ఫస్ట్ వేవ్ లో 20 వేల నుంచి 35 వేలరూపాయల వరకు బ్లాక్ లో ఉండగా ఇప్పుడు కూడా అదే తీరులో లభించడం గమనార్హం. దాంతో ప్రభుత్వం చెబుతున్న మాటలకు వాస్తవంగా మార్కెట్ లో లభిస్తున్న రేటు కు పొంతన లేకుండా పోయింది. కంపెనీ ని బట్టి మూడు వేల రూపాయలనుంచి ఏడు వేలరూపాయల లోపు మాత్రమే ఈ మందును విక్రయించాలిసి ఉంది. ఒక రోగికి సుమారు ఆరు ఇంజెక్షన్ లను కోర్స్ గా వినియోగిస్తున్నారు. దాంతో బ్లాక్ లో కొనుగోలు చేసేవారు ఈ ఒక్క ముందుకే లక్ష రూపాయలకు పైగా వెచ్చించాలిసి వస్తుంది.మూడు రోజుల ప్యాకేజీ, ఐదు రోజుల ప్యాకేజీ, పది రోజుల ప్యాకేజీ 14 రోజుల ప్యాకేజీ అంటూ రెండు లక్షల రూపాయల నుంచి మొదలు అవుతుంది. ఒక్కో ఆసుపత్రి ఒక్కో రకమైన ఫీజులు నిర్ధారిస్తున్నాయి. రోజుకు కనీసం 50 నుంచి 90 వేలరూపాయలు పీకేస్తున్నారంటే ప్రైవేట్ ఆసుపత్రులు దందా ఎంత దారుణంగా ఉందొ చెప్పొచ్చు. ఇలా ప్రైవేట్ ఆసుపత్రులు కరోనా రోగులకు ఆఫర్లు పెట్టి లక్షల రూపాయలను గుంజుతున్నాయి. దాంతో పేషేంట్ బయటకు వచ్చేటప్పటికి వారి కుటుంబం ఆర్ధికంగా అప్పులపాలు కావాలిసి వస్తుంది. వాస్తవానికి ప్రభుత్వం ప్రకటించిన విధంగా అయితే ప్రైవేట్ ఆసుపత్రులు రోజుకు ఒక పేషంట్ దగ్గర 3250 రూపాయలు మాత్రమే వసూలు చేయాలి. రోగి కి ఐసియు చికిత్స జరపాలిసి వస్తే 5480 రూపాయలు, వెంటిలేటర్ పై ఉంచితే రోజుకు 10380 రూపాయలు, రూమ్ ఛార్జ్ గా 600 రూపాయలు పీపీఈ కిట్లు వైరస్ నిర్ధారణ కిట్లకు అదనపు ధరలను వసూలు చేయొచ్చు కానీ ఈ ధరలను ఏ ఆసుపత్రి అమలు చేస్తున్నదే లేదన్నది రోగుల గగ్గోలు. దీనికి తోడు కరోనా వైద్యం చేయడానికి అనుమతి లేని ఆసుపత్రులు సైతం కోకొల్లలు. అయినా వీటిని నియంత్రణ చేయాలిసిన వ్యవస్థలు నిద్రాణంలో ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వైరస్ మరింత విజృంభిస్తుందన్న నిపుణల హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వాలు మేల్కొని ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీకి చెక్ పెట్టక పోతే సామాన్యుల పరిస్థితి అంతే సంగతి అన్న ఆందోళన సర్వత్రా నెలకొంది.

## జిల్లా వ్యాప్తంగా ఉన్న సఫాయి కర్మాచారులను లెక్క కట్టండి





కర్నూలు, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి:జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలలో పనిచేస్తున్న సఫాయి కర్మచారుల యొక్క లిస్టు తయారు చేయించి, సఫాయి కర్మచారి కుటుంబాలను ఆదుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు కోరారు. సోమవారం సఫాయి కర్మచారి సమస్యల పరిశీలన కోసం వచ్చిన సఫాయి కర్మచారి నేషనల్ కమిషన్ చైర్మన్ యం వెంకటేశన్ కు జిల్లాలో ఉన్న సఫాయి కార్మికుల సమస్యలను వివరించడం తో పాటు, స్కావేంజర్ కార్మికహక్కుల పోరాట సంఘం జిల్లా కార్యదర్శి ఆంద్రా గురుస్వామి, కెవిపిఎస్ మహిళా నాయకురాలు ధరూరు విజయ తో కలిసి చైర్మన్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక సునయన ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే స్కావెంజర్లు మాత్రమే ప్రభుత్వ లెక్కల్లో ఉన్నారని, కానీ చాలామంది ప్రైవేట్ హాస్పిటల్లు, లాడ్జిలు, స్కూల్లు, కళాశాలలు, సినిమాలు, ఇతర ప్రైవేట్ సంస్థలలో పనిచేసే వర్కర్లు లెక్క లోకే రావడం లేదన్నారు. వీరందరినీ ప్రత్యేక లెక్క తీయించి వారి బతుకుల్లో సమూల మార్పు జరిగే విధంగా ఆదుకోవాలన్నారు. నేషనల్ సఫాయి కర్మచారి కార్పొరేషన్ ద్వారా సఫాయి కర్మచారిలకు ఇచ్చేటటువంటి ఎన్ ఎస్ కె ఎఫ్ డి సి రుణాలను 2018 నుండి నిలిపివేశారని. వాటిని తిరిగి పునరుద్ధరించి పూర్తి సబ్సిడీతో రుణాలను ఇచ్చి ఆదుకోవడం తో పాటు, ఇళ్ల సౌకర్యం కల్పించాలన్నారు. సఫాయి కర్మచారి నేషనల్ కమిషన్ చైర్మన్ ఎం వెంకటేశన్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో సఫాయి కర్మచారుల కోసం ప్రత్యేకమైన చైర్మన్ మరియు ప్రత్యేకమైన కార్పొరేషన్ కూడా ఉన్నాయని, వాటిని రాష్ట్ర స్థాయిలో కూడా ఏర్పాటు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కలుస్తామన్నారు. సఫాయి కర్మచారి లకు సంబంధించి ఎలాంటి వివక్ష చూపిన కఠినమైన చర్యలు తీసుకుంటామని మీ సమస్యలను డైరెక్టుగా వెబ్సైట్ ద్వారా గాని లేదా వాట్సావ్ నెంబర్ కు గాని తెలియజేయండన్నారు. హాస్పిటల్ వర్కర్ల పై వివక్ష చూపుతూ ఇబ్బంది పెట్టిన శ్రీనివాస్ రెడ్డి పై తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ వీరపాండియన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీ, పంచాయతీ పరిధిలో పనిచేసే స్కావెంజర్స్ కార్మికులందరికీ 18 వేల వేతనాన్ని ఇవ్వాలన్నారు. ఇంటి సౌకర్యం లేని వాళ్ళందరికీ వెంటనే ఇంటి సౌకర్యం కల్పిస్తామన్నారు. స్కావెంజర్ లు అందరికీ వారంలో ఏదో ఒక రోజు తప్పకుండా సెలవు ఇవ్వాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి పిల్లల విద్య విషయంలో మానవతా దృక్పథంతో సహకరించాలన్నారు. వైద్యానికి సంబంధించి మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో కూడా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ లాగా సఫాయి కర్మచారి లకు సంబంధించిన సమస్యలపై పరిశీలన చేసి పరిష్కరించేం దుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ గౌతమి శాలిని, డి ఆర్ వో పుల్లయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చంద్రశేఖర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రమా దేవి, డి ఎస్ డబ్ల్యూ ఓ చింతా మణి మరియు ఇతర అధికా రులు, సామాజిక ఉద్యమ నాయ కులు, సఫాయి కర్మచారిలు పాల్గొన్నారు.

## చంద్రబాబు జన్మదిన వేడుకలు



సత్తెనపల్లి, ఏప్రిల్ 20, ప్రజాపాలన ప్రతినిధి: భావితరాల బంగారు భవిష్యత్తుకు అహర్నిశలు శ్రమిస్తున్న అలుపెరుగని తెలుగు ప్రజల వెలుగు కెరటం, అమరావతి స్వాప్నికుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కోడెల శివప్రసాద్ గారి కార్యాలయంలో కేక్ కట్ చేసి నారా చంద్రబాబు నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు పూజల వెంకట కోటయ్య, సయ్యద్ పెద కరిముల్ల, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరావు, రాజుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంచుల నరసింహా రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి,కంబాల వెంకటేశ్వరరావు, రాంబో బుడే,16 వ వార్డ్ కౌన్సిలర్ కంభంపాటి అబ్రహాం,29 వ వార్డ్ కౌన్సిలర్ షేక్ జాని,గోరంట్ల సర్పంచ్ మద్దిగుంట్ల వెంకయ్య, భీమవరం సర్పంచ్ నిశనం యెాన, బలిజేపల్లి సురేష్,దర్శి సురేష్, జాను, నాగుల్, సైద టైలర్, స్టార్ శుభాని, కర్నాటి శ్రీను, పుట్టి హనుమంతరావు, యర్రా వెంకటేశ్వరరావు, రాయిడి వెంకటరావు, శ్రీను, మీరా హుస్సేన్, పసుపులేటి లింగేశ్వర రావు, కామేపల్లి శ్రీను, సొంపల్లి హనుమంతు రావూ,ఖాసీం, మందడపు శ్రీను, ఆరెపల్లి వెంకట్రావు , భండారు నాగరాజు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మరోసారి జత కట్టిన విజయ్ దేవరకొండ - రష్మిక..!



టాలీవుడ్ లో సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ – లక్కీ బ్యూటీ రష్మిక మందన్నా జోడీకి ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 'గీతగోవిందం' సినిమాలో 'ఇంకేం ఇంకేం ఇంకేం కావాలే' అంటూ ఆన్ స్క్రీన్ రొమాన్స్ పండించిన ఈ జంట.. 'డియర్ కామ్రేడ్' మూవీతో మరోసారి జతకట్టారు. సిల్వర్ స్క్రీన్ పై మంచి జోడీ అనిపించుకున్న వీరిద్దరూ రియల్ లైఫ్ లో రిలేషన్ షిప్ లో ఉన్నారని అప్పట్లో పుకార్లు ఓ రేంజ్ లో పుట్టుకొచ్చాయి. హీరో రక్షిత్ శెట్టితో రష్మిక ఎంగేజ్మెంట్ క్యాన్సిల్ అవడానికి కారణం ఇదేనని గుసగుసలు వినిపించాయి. కానీ ఇవేవీ పట్టించుకోని ఈ క్రేజీ జంట.. ఎవరి పనుల్లో వాళ్లు బిజీ అయ్యారు. అయితే ఇప్పుడు మరోసారి విజయ్ – రష్మిక కలిసి నటించినట్లు తెలుస్తోంది. కాకపోతే అది ఏ సినిమా కోసమో అనుకుంటే పొరపాటే. వీరిద్దరూ కలిసి నటించింది ఓ కమర్షియల్ యాడ్ కోసం. సంతూర్ ప్రొడక్ట్ కొత్త బ్రాండ్ అంబాసిడర్స్ గా విజయ్ దేవరకొండ – రష్మిక మందన్నా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా వీరిద్దరితో ఇటీవల యాడ్ షూటింగ్ చేసినట్లు తెలుస్తోంది. విజయ్ మోకాళ్లపై కూర్చొని రష్మికకు ఓ గిఫ్ట్ అందిస్తున్నట్లు ఈ యాడ్ లో కనిపిస్తున్నారు. వెండితెరపై ఫర్ఫెక్ట్ పెయిర్ అనిపించుకున్న విజయ్ – రష్మిక సంతూర్ యాడ్ తో మరోసారి అలరించబోతున్నారు. ఇకపోతే వీరిద్దరూ ఇప్పుడు బాలీవుడ్ లో సత్తా చాటే ప్రయత్నాల్లో ఉన్నారు. విజయ్ 'లైగర్' అనే పాన్ ఇండియా సినిమా చేస్తుంటే.. 'మిషన్ మజ్ను' సినిమాతో రష్మిక బాలీవుడ్ లో అడుగుపెడుతోంది. రెండు సినిమాల షూటింగ్స్ ముంబై లోనే జరుగుతుండటంతో ఇద్దరూ వీలైనప్పుడల్లా కలుస్తున్నారని తెలుస్తోంది.

## బ్లాక్ బస్టర్ డైరెక్టర్ కు బాలయ్య గ్రీన్ సిగ్నల్..?





టాలీవుడ్ లో 100% సక్సెస్ రేట్ తో దూసుకుపోతున్నాడు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. అయితే అనిల్ ఎప్పటి నుంచో సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణతో సినిమా చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో దర్శకుడు మాట్లాడుతూ.. బాలకృష్ణకి ఇప్పటికే ఓ స్టోరీ లైన్ చెప్పానని.. ఆయన నుంచి గ్రీన్ సిగ్నల్ రావాల్సి ఉందని వెల్లడించారు. అయితే తాజాగా సినీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం బాలయ్య సైడ్ నుంచి స్టోరీకి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిందని తెలుస్తోంది. బాలయ్య కోసం అనిల్ రవితేజ ఓ పవర్ ఫుల్ స్టోరీ రెడీ చేసారని.. దీనికి గ్రీన్ సిగ్నల్ రావడంతో వచ్చే ఏడాది ఈ ప్రాజెక్ట్ ని సెట్స్ పైకి తీసుకెళ్తారని టాక్ నడుస్తోంది. అంతేకాక ఈ ప్రతిష్టాత్మక సినిమా షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై రూపొందనుందని అంటున్నారు. ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ' అనే సినిమాలో నటిస్తున్నారు బాలకృష్ణ. దీని తర్వాత గోపీచంద్ మలినేని తో ఓ సినిమా చేయనున్నాడు. ఈ క్రమంలో అనీల్ రావిపూడితో సినిమా ఉండే అవకాశాలు ఉన్నాయి. ఇకపోతే అనిల్ రావిపూడి ప్రస్తుతం సక్సెస్ ఫుల్ 'ఎఫ్ 2' ఫ్రాంచైజీలో 'ఎఫ్ 3' సినిమాని తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. కోవిడ్ సోకడంతో క్వారంటైన్ లో ఉన్న దర్శకుడు.. వచ్చే నెలలో మైసూర్ లో ఓ లాంగ్ షెడ్యూల్ ప్లాన్ చేసుకున్నారు. 'ఎఫ్ 3' చిత్రాన్ని ఆగస్ట్ 27న విడుదల చేయనున్నారు. నిజానికి బాలయ్యతో పాటుగా మహేష్ బాబు – రామ్ పోతినేని లతో సినిమాలు చేయడానికి స్టోరీ రెడీ చేసుకున్నారు అనిల్. అయితే మహేష్ 'సర్కారు వారి పాట' తర్వాత త్రివిక్రమ్ శ్రీనివాస్ తో సినిమా చేస్తారని టాక్ వస్తోంది. అలానే రామ్ ఇటీవలే లింగుస్వామి దర్శకత్వంలో ఓ బైలింగ్వల్ కి కమిట్ అయ్యాడు. ఈ నేపథ్యంలో అనిల్ రావిపూడి ముందుగా బాలయ్య తో సినిమా చేయడానికి సన్నాహాలు చేసుకుంటున్నారని సమాచారం.

# కియరా ఫేట్ మార్చే మరొకటి అవుతుందా?

టాలీవుడ్ బాలీవుడ్ లో కియరా అద్వాణీ పేరు మార్మోగుతోంది. తెలుగులో ఎన్ని ఆఫర్లు వచ్చినా ఈ అమ్మడు హిందీ అవకాశాల్ని వదులుకోలేక అంగీకరించడం లేదు. మునుముందు తెలుగులో ఒక అగ్ర హీరో సరసన కియరా నటించనుందని కథనాలొస్తున్నాయి. ఈలోగానే ఈ బ్యూటీ బాలీవుడ్ లో తెరకెక్కుతున్న అపరిచితుడు (అన్నియన్) రీమేక్ కి సంతకం చేసి హాట్ టాపిక్ గా మారింది. కబీర్ సింగ్ తర్వాత మళ్లీ ఇది తన కెరీర్ కి క్రేజీ ప్రాజెక్ట్. శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ హిందీ రీమేక్ లో రణవీర్ సింగ్ కథానాయకుడిగా నటిస్తుంటే అతడి సరసన కియరా నటించనుంది. గత శుక్రవారం ఒప్పందం కుదుర్చుకుందని కథనాలొస్తున్నాయి. ఈ సినిమా హక్కుల విషయంలో నిర్మాత వి రవిచంద్రన్ తో శంకర్ వివాదం గురించి తెలిసినదే. ఓవైపు వివాదం నడుస్తున్నా ఈలోగానే కియరాను ఫైనల్ చేశారన్న వార్త వేడెక్కించింది. ఇకపోతే అపరిచితుడులో సదా పోషించిన పాత్రలోనే కియరా నటించనుంది. అందాల కియరా తన కెరీర్ లోనే మేలిమలుపు ఈ పాత్ర అని టాక్ వినిపిస్తోంది. నేటితో కియరా నటించిన భరత్ అనే నేను మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ట్విట్టర్ లో తన ఆనందం వ్యక్తం చేసింది కియరా. అపరిచితుడు హిందీ రీమేక్ ని పెన్ స్టూడియోస్ అధినేత జయంతిలాల్ గడా నిర్మిస్తున్నారు.




## "పుష్ప"లో అడుగు పెట్టిన విలక్షణ నటుడు.!

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా ఇంటెలిజెంట్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియన్ చిత్రం "పుష్ప". లేటెస్ట్ గా వచ్చిన టీజర్ తో భారీ రెస్పాన్స్ ను కొల్లగొట్టిన ఈ చిత్రం ఇప్పుడు శరవేగంగా జరుపుకుంటుంది. మరి ఇదిలా ఉండగా ఈ చిత్రానికి సంబంధించి లేటెస్ట్ అప్డేట్ ఒకటి వినిపిస్తుంది. ఈ మధ్యనే ఈ చిత్రంలో విలన్ రోల్ కు తీసుకున్న విలక్షణ నటుడు ఫహద్ ఫాసిల్ ఈ చిత్రానికి తన షూట్ నిమిత్తం సెట్స్ లో అడుగు పెట్టినట్టు తెలుస్తుంది. మళయాళంలో తన సినిమాలతో మన దగ్గర కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నా ఈ నటుడు ఈ సినిమాలో బన్నీకి విలన్ గా చేస్తున్నాడన్న వార్త రావడంతో ఈ కాంబోపై మరిన్ని అంచనాలు సెట్టయ్యాయి. మరి ఆన్ స్క్రీన్ పై వీరి బ్యాటిల్ ఎలా ఉ ఒంటుందో చూడాలి. ఇక ఈ భారీ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.



## 'రుద్ర' సిరీస్ తో డిజిటల్ వరల్డ్ లోకి స్టార్ హీరో..!




రాబోయే రోజుల్లో వెబ్ కంటెంట్ హవా కొనసాగుతుందని భావించిన స్టార్ హీరోహీరోయిన్లు డిజిటల్ వరల్డ్ లో అడుగులు వేస్తున్నారు. ఈ ట్రెండ్ బాలీవుడ్ నుంచి సౌత్ ఇండస్ట్రీకి కూడా పాకింది. బాలీవుడ్ లో ఎప్పటి నుంచో అనేకమంది స్టార్ యాక్టర్స్ వెబ్ సిరీస్ లలో నటిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో స్టార్ హీరో అజయ్ దేవగన్ కూడా డిజిటల్ వరల్డ్ లో ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయ్యారు. ''రుద్ర'' అనే సిరీస్ తో డిజిటల్ డెబ్యూ ఇస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'ది ఎడ్జ్ ఆఫ్ డార్క్ నెస్' అనేది దీనికి ఉపశీర్షిక. %దీదీజ% స్టూడియోస్ ఇండియా సహకారంతో అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ సంస్థ ఈ సిరీస్ ను నిర్మిస్తున్నారు. 'రుద్ర – ది ఎడ్జ్ ఆఫ్ డార్క్ నెస్' క్రైమ్ డ్రామా సిరీస్ 2021లోనే డిస్నీంహాట్ స్టార్ విఐపిలో విడుదల కానున్నట్లు తాజాగా వెల్లడించారు. తన కెరీర్ లో ఎన్నో సినిమాల్లో పోలీస్ ఆఫీసర్ గా నటించిన అజయ్ దేవ్గన్.. ఇప్పుడు తన మొట్టమొదటి డార్క్ క్రైమ్–డ్రామా సిరీస్ 'రుద్ర' లో ఐకానిక్ కాప్ గా కనిపించనున్నాడు. ఇది 'లూథర్' అనే బ్రిటీష్ డ్రామా సిరీస్ ఆధారంగా రూపొందుతోంది. స్పెషల్ క్రైమ్ స్టోరీతో పవర్ ఫుల్ పాత్రలతో రూపొందుతున్న ఈ సిరీస్ ని ముంబైలోని ఐకానిక్ ప్రదేశాల్లో చిత్రీకరించినట్లు తెలుస్తోంది. దీని గురించి అజయ్ దేవగన్ మాట్లాడుతూ.. "యూనిక్ కథలు చెప్పడానికి గుడ్ టాలెంట్ తో వర్క్ చేయడానికి నేను ప్రయత్నిస్తుంటాను. డిజిటల్ వరల్డ్ నన్ను బాగా ఎగ్జైట్ చేసింది. 'రుద్ర' సిరీస్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. పోలీస్ పాత్రలు నాకు కొత్త కాదు. కానీ ఇందులో మరింత ఇంటెన్స్ కాంప్లెక్స్ డార్క్ గా నా పాత్ర ఉంటుంది" అని చెప్పుకొచ్చారు. ఇకపోతే బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగన్ 'ఆర్.ఆర్.ఆర్' సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెడుతున్న సంగతి తెలిసిందే. దర్శకధీరుడు రాజమౌళి ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ ఫిక్షనల్ పీరియాడికల్ మూవీలోఎన్టీఆర్ – రామ్ చరణ్ లతో కలిసి అజయ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ విశేష స్పందన తెచ్చుకుంది. దసరా పండగ సందర్భంగా అక్టోబర్ 13న 'ఆర్.ఆర్ ఆర్' విడుదల కానుంది. అలానే అజయ్ దేవగన్ హీరోగా నటించిన 'మైదాన్' మూవీ అక్టోబర్ 15న రిలీజ్ అవుతుంది.

## 'ఐకాన్' ప్రాజెక్ట్ బన్నీతో కాదా..? మరో స్టార్ హీరోతోనా..?




స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఎప్పటినుంచో ఊరిస్తూ వస్తున్న "ఐకాన్" ప్రాజెక్ట్ ని పట్టాలెక్కించే పనిలో ఉన్నారని తెలుస్తోంది. ఇటీవల దిల్ రాజు మీడియాతో మాట్లాడుతూ తాము వెంటనే చేయబోయేది 'ఐకాన్' సినిమానే అని వెల్లడించారు. అల్లు అర్జున్ హీరోగా వేణు శ్రీరామ్ దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై రెండేళ్ల క్రితం ఈ చిత్రాన్ని ప్రకటించగా.. అనివార్య కారణాల వల్ల సెట్స్ పైకి రాలేదు. ఇప్పుడు వేణు శ్రీరామ్ 'వకీల్ సాబ్' తో హిట్ కొట్టడంతో ఐకాన్ ప్రాజెక్ట్ మళ్ళీ వార్తల్లోకి వచ్చింది. అయితే ఇప్పుడు 'ఐకాన్' సినిమాలో హీరో బన్నీ కాదని.. మరో స్టార్ హీరోతో చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. దిల్ రాజు 'ఐకాన్' సినిమా చేస్తామని ప్రకటించారు కానీ హీరో అల్లు అర్జున్ గురించి ఎక్కడా ప్రస్తావించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. దీనికి తోడు ఈ సందర్భంగా 'ఐకాన్ స్టార్' ట్యాగ్ లైన్ గురించి నిర్మాత చేసిన వ్యాఖ్యలు కూడా బన్నీ ఈ ప్రాజెక్ట్ చేయడం లేదనే విషయాన్ని వెల్లడిస్తున్నాయని కామెంట్స్ వస్తున్నాయి. 'ఐకాన్ స్టార్ అని ఆయన పెట్టుకున్నాడు.. మనం పెట్టింది కాదు' అని దిల్ రాజు అనడంపై అల్లు అర్జున్ అభిమానులకు ఇబ్బంది కలిగించాయి. అదే సమయంలో 'ఐకాన్' సినిమా బన్నీ చేయడం లేదనే సంకేతాలు కూడా ఇస్తున్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో కారణాలేవైనా అల్లు అర్జున్ 'ఐకాన్' చేయడం లేదని.. ఈ స్క్రిప్ట్ పై పూర్తి నమ్మకం పెట్టుకున్న దిల్ రాజు ఇప్పుడు వేరే హీరో కోసం ప్రయత్నాలు చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. 'ఐకాన్ – కనబడుటలేదు' ప్రాజెక్ట్ గురించి వస్తున్న వార్తల్లో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే.

## 'యంగ్ టైగర్'తో మరోసారి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్..!



టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం రాజమౌళితో ఆర్ఆర్ఆర్ సినిమా చేస్తూ బిజీగా ఉన్నాడు. ఆ సినిమా కంప్లీట్ అయిన వెంటనే తన తదుపరి మొదలుపెట్టే ఆలోచనలో ఉన్నాడట. అయితే ఆర్ఆర్ఆర్ సినిమాతో ఎన్టీఆర్ పాన్ ఇండియా స్టార్డం అందుకోనున్నాడు. అసలే రాజమౌళితో సినిమా అంటే అంచనాలు ఓ రేంజిలో ఉంటాయి. అలాంటిది ఎన్టీఆర్ రాజమౌళి కాంబినేషన్ లో నాలుగో సినిమా ఇది. ఈ సినిమా ఈ ఏడాది దసరా కానుకగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత ఎన్టీఆర్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్టార్ డైరెక్టర్ కొరటాల శివతో తన 30వ సినిమా చేయనున్నాడు. ఇటీవలే త్రివిక్రమ్ సినిమా కాన్సల్ అవ్వడంతో వెంటనే కొరటాల శివతో ఓకే చేసుకున్నాడు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించి ప్రీ–ప్రొడక్షన్ పనులతో పాటు నటీనటుల ఎంపిక జరుగుతుంది. డైరెక్టర్ కొరటాల ప్రస్తుతం ఆచార్య సినిమాను కంప్లీట్ చేస్తున్నాడు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న ఆచార్య ఈ ఏడాది విడుదల కానుంది. ఇదిలా ఉండగా.. ఎన్టీఆర్ తో తీయబోయే సినిమా కోసం కొరటాల మరోసారి మ్యూజిక్ డైరెక్టర్ మణిశర్మనే ఎంపిక చేయనున్నట్లు టాక్ నడుస్తుంది. వీరి కాంబినేషన్ లో ఆచార్య రూపొందగా.. రెండోసారి ఎన్టీఆర్ సినిమాకు పని చేయనున్నట్లు సినీవర్గాలలో చర్చలు నడుస్తున్నాయి. అయితే ఎన్టీఆర్ – మణిశర్మ కాంబినేషన్ లో ఇదివరకు చాలా సూపర్ హిట్ ఆల్బమ్స్ ఉన్నాయి. చూడాలి మరి మళ్లీ క్రేజీ కాంబో సెట్ అవుతుందేమో!

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com